# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ మంగళవారం | 11 నవంబర్ 2025 | ■ 13 పేజీలు


## ముక్కోటి గొంతుకలు శోకతప్తం



పాటతో పోటెత్తి, ఉద్యమాన్ని ఉర్రూతలూగించిన అందెశ్రీ అస్తమయం

- మహాప్రస్థానానికి ఏగిన తెలంగాణ ప్రజల లోక కవి
- ఆకస్మిక మరణంతో విషాదంలో తెలంగాణ సాహిత్యత లోకం
- జయ జయహే తెలంగాణ గీతంతో జగత్ప్రసిద్ధి
- ఆదిలాబాద్ జిల్లా ప్రాముఖ్యతను వివరించిన అందెశ్రీ

# హృదయ వేదన!

## భయపెడుతున్న.. గుండెపోట్లు..

చావు.. పుట్టుకలు దైవాధీనం అంటారు. ఏ క్షణాన ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. చావు ఎటువైపు నుంచి ఎలా వస్తుందో కూడా తెలియదు. కొన్ని సంఘటనలు చూస్తే కలో నిజమో అర్థం కాని పరిస్థితి. సెలబ్రిటీల నుంచి సామాన్యుల వరకు ఎవరు ఎప్పుడు ఎలా చనిపోతున్నారో చెప్పలేని పరిస్థితి. వయసుతో సంబంధం లేకుండా ముంచుకొస్తున్న కార్డియాక్ అరెస్ట్.. ప్రాణాల్ని బలితీసుకుంటోంది. గుండెపోటుతో ఎవరైనా మరణించారు అనే వార్త వినగానే చాలా మందిలో కలవరం మొదలవుతోంది. ఎవరికైనా గుండెపోటు వచ్చిందంటే చాలు.. తమకూ ఏదో అయిపోతుందని ఆస్పత్రి బాట పడుతున్నారు. ఊబకాయం, గతంలో ఉన్న శారీరక శ్రమ లేకపోవడం, గ్యాస్ ట్రబుల్ వంటి సమస్యలు ఎక్కువ మందిలో ఆందోళనకు కారణమవుతోంది. ఆహార నియమాలను పాటిస్తూ.. వైద్య సలహాలు పాటిస్తే.. ఎలాంటి సమస్య ఉండబోదని వైద్యులు చెబుతున్నారు.

■ ప్రభాత సమాచారం
ఆదిలాబాద్

- 40 ఏళ్లు దాటిన ప్రతీ ఒక్కరిలోనూ ఆందోళన
- గ్యాస్ ట్రబుల్ సమస్యనూ హార్ట్ ఎటాక్‌గా భావిస్తున్న వైనం..
- మరణ వార్తలు విన్న వెంటనే డాక్టర్ల చెంతకు..
- సరైన వ్యాయామం లేకపోవడంతో అనారోగ్య సమస్యలు
- రోజు రోజుకూ పెరుగుతున్న ఆధునిక వైద్య సదుపాయాలు
- ఆందోళన వద్దంటున్న వైద్యులు.. గుండె జబ్బులకు వైద్యం ఉందని భరోసా

8 లో

**లయ తప్పుతున్న లబ్‌డబ్**

13



## నమో నారాయణ

- నేత్రపర్వంగా జైనథ్ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రథోత్సవం
- పురవీధుల్లో ఊరేగిన స్వామివారు ■ వేలాదిగా తరలివచ్చిన భక్తులు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా జైనథ్ మండలంలోని శ్రీ లక్ష్మీ నారాయణస్వామి ఆలయంలో సోమవారం నిర్వహించిన రథోత్సవం నేత్రపర్వంగా సాగింది. పురవీధులు నారాయణ నామస్మరణతో మార్మోగాయి. ఉమ్మడి జిల్లాతో పాటు మహారాష్ట్ర నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## వాటర్ బాటిల్‌లో యూరిన్


- తోటి విద్యార్థుల ఘాతుకం..
- తాగిన విద్యార్థికి ఇన్‌ఫెక్షన్
- పోలీసులకు ఫిర్యాదు

విద్యార్థి నీళ్ల బాటిల్‌లో తోటి విద్యార్థులు యూరిన్ పోశారు. ఈ ఘటన కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లోని మహాత్మ జ్యోతి బాపులే హాస్టల్‌లో చోటుచేసుకుంది. హనీష్ అనే 7వ తరగతి విద్యార్థి బాటిల్‌లో తోటి విద్యార్థులు యూరిన్ పోశారు.



## అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు

13




- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి..
- ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే
- దళారులను నమ్మి మోసపోవద్దు
- కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ నియోజకవర్గంలో మొదటి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయి సోమవారం గృహ ప్రవేశం జరిగింది. కడెం మండలం కొండుకూరులో సుజాత, ముత్యం దంపతులకు మంజూరైన గృహ నిర్మాణం పూర్తి చేసుకున్నారు. గృహ ప్రవేశం నిర్వహించగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను ఆహ్వానించారు. ఏఎంసీ ఛైర్మన్ భూషణం, డీఈ గంగాధర్, ఏఈ విష్ణులతో కలిసి ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.




# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహించొద్దు

**పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**నిర్మల్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
అన్ని పంటల కొనుగోలు ప్రక్రియ వేగంగా చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి హైదరాబాద్ నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, వరి, పత్తి, సోయా, మొక్కజొన్న పంటల కొనుగోలు ప్రక్రియ నిర్ణిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరిపడినన్ని గన్ని సంచులు, తూకపు, తేమ యంత్రాలు, టార్పలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఇప్పటివరకు ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అంచనా కొనుగోలు, ఇప్పటివరకు కొనుగోలు చేసిన పంట, ఇంకనూ ప్రారంభించాల్సిన కొనుగోలు కేంద్రాలు, కొనుగోలు చేయాల్సిన పంట, తదితర అంశాల వివరాలను పలువురు అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంట కొనుగోలుకు ఈనెల కీలకమని, అధికారులు జాగ్రత్తగా ఉండాలన్నారు. వాతావరణ పరిస్థితులు మారే అవకాశం ఉన్నందున రైతులకు నష్టం వాటిల్లకుండా నిర్ణిత గడువులోగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. వాతావరణ వివరాలను రైతులకు తెలియజేస్తూ, పంట ధాన్యం నష్టపోకుండా చూడాలని చెప్పారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సకాలంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టర్లు స్వయంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తూ, కొనుగోలు ప్రక్రియ సరిగ్గా జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. పంటల తేమ శాతం విషయంలో రైతులకు ఉపశమనం కలిగేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతామని అన్నారు. కౌలు రైతులకు తమ పంటను అమ్ముకునే విషయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. వెంట వెంటనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేయాలని తెలిపారు. పంటల కొనుగోలులో రాబోయే 3,4 వారాలు అత్యంత కీలకమని మంత్రి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వీసీ హాలు నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడా కూడా అన్ని పంటల కొనుగోలు ప్రక్రియ ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహిస్తున్నామన్నారు. ఇంకా ఏవైనా పంటల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించన ట్లయితే వెంటనే ప్రారంభించాలన్నారు. పంటల తేమ శాతం విషయంలో రైతులకు వెసులుబాటు కలిగించాలని అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. టార్పలిన్లు, గన్ని సంచులు సరిపడినన్ని అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. పంటలన్నింటినీ రైతులు ప్రభుత్వానికే అమ్మేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వివరించారు. రోజువారీగా కొనుగోలు చేసిన పంటల వివరాలు తమకు అందజేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన వరి ధాన్యపు వివరాలు ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ రోజువారీగా పూర్తి చేసి, రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యే విధంగా చూడాలని అన్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి ధాన్యం జిల్లాలోనికి అమ్మేందుకు తీసుకురాకుండా ఉండేలా అన్ని అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలిగితే పౌర సరఫరాల టోల్ ఫ్రీ నెంబర్ 91829 58858 ను సంప్రదించాలని సూచించారు. పంటల కొనుగోలుకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులంతా సమన్వయంతో పనిచేసి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవో రత్నకళ్యాణి, పౌర సరఫరాల అధికారి రాజేం దర్, పౌర సరఫరాల జిల్లా మేనేజరు సుధాకర్, డీఆర్డీవో విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, డీసీఓ నర్సయ్య పాల్గొన్నారు.



## రైతుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
2025- 26 సంవత్సరానికి గాను వరి ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా రైతుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతు సంక్షేమం కోసం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగంగా రైతుల సౌకర్యం కొరకు కంట్రోల్ రూమ్ నం.6303928682 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో 1967, 1800 4250 0333 నెంబర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు అవసరమైన కొనుగోలు కేంద్రాల సమాచారం అందించడంతో పాటు, కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, తేమ యంత్రాలు ఇతర అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క రూపాయిని ప్రజల సౌకర్యార్థం వినియోగించాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**





**నిర్మల్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
గ్రామ పంచాయతీ, జిల్లా పరిషత్, మున్సిపల్ శాఖలకు వివిధ నిధులు, పన్నులు, తదితర రూపేనా సమకూరే నిధులు, ఆదాయాన్ని పకడ్బందీగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖలకు వివిధ రూపాల్లో ప్రభుత్వాలు అందించే నిధులు, స్థానికంగా.. అద్దెలు, వివిధ పన్నులు, నిర్మాణ అనుమతుల ఫీజులు, లైసెన్సు ఫీజులు, నిర్మాణ అనుమతుల ఫీజులు, సంతలు, లే అవుట్లు, రిజిస్ట్రేషన్లు, తదితర రూపాల్లో సమకూరిన నిధులు, వాటిలోంచి వినియోగించిన నిధుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ప్రతి ఒక్క రూపాయిని, సమగ్రంగా ప్రజల సౌకర్యార్థం వినియోగించాలని అన్నారు. వివిధ రూపాల్లో శాఖలకు వచ్చే ఆదాయం పెంపుపై దృష్ట సారించాలని పేర్కొన్నారు. ప్రజలంతా నూతన నిర్మాణాలకు సంబంధించి అనుమతులు తప్పనిసరిగా పొందాలని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, నిర్మల్, ఖానాపూర్ ల మున్సిపల్ కమిషనర్ లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి





**ఆదిలాబాద్ జిల్లా జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వేగంగా, పారదర్శకంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్ధారించి, పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసు కోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ఉపాధి, భూభారతి సహా వివిధ విభాగాలకు చెందిన మొత్తం 108 దరఖాస్తులు అందాయని, వాటిని శాఖల వారీగా త్వరితగతిన పరిశీలించి పురోగతి వివరాలు దరఖాస్తుదారులకు తెలియజే యాలని సూచించారు. అనంతరం రచయిత, కవి అందే శ్రీ మృతికి అదనపు కలెక్టర్, అధికారులు రెండు నిమిషాల మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యా మలాదేవి, ఆర్డీవో స్రవంతి, డిప్యూటీ కలెక్టర్ వంశీ కృష్ణతో అధికారులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించడమే ధ్యేయం

**లక్సెట్టిపేట, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
వ్యవసాయ రంగానికి నాణ్యమైన కోతలు లేని విద్యుత్ అందించడం కోసమే అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశామని మంచిర్యాల ఎన్పిడిసిఎల్ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ జాడే ఉత్తమ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సూరారం సబ్ స్టేషన్‌లో అదనంగా 5 ఎంవి పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. లో ఓల్టేజి లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాతో వ్యవసాయ విద్యుత్ మోటర్లు కాలిపోకుండ ఉండడానికే రైతు ఆర్థికంగా నష్ట పోకుండా నాణ్యమైన విద్యుత్ అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. డివిజనల్ ఇంజనీర్ ఎంఎ కైసర్, డీఈ ఎంఆర్టి బానోత్ రాజన్న, ఎంఆర్టి ఏడిఈ శరత్ కుమార్ లక్షెట్టిపేట ఏడిఈ ఎం. ప్రభాకర్ రావు, అబ్దుల్ కలీం, ఏఈ ఎంఆర్టి, ఏఈ గణేష్ పాల్గొన్నారు.



## ప్రజావాణి సమస్యల పరిష్కారంపై
# ప్రత్యేక దృష్టి సారించాలి

### బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి - నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె స్వయంగా హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీపై అధికారులు వెంటనే స్పందించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సమీక్షించి, సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టవద్దన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగాలని స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు ఫీల్డ్ విజిట్లు నిరంతరం నిర్వహిస్తూ, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల ఫేషియల్ రికగ్నిషన్ హాజరు వ్యవస్థపై పర్యవేక్షణ కఠినంగా ఉండాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలును నిరంతరం పర్యేక్షించాలని ఆదేశించారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలనకు సంబంధించి జిల్లాలో చేపట్టనున్న అవగాహన కార్యక్రమాల గోడప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. బాల్యవివాహాల నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం పెంచేందుకు విస్తృత కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## 'అమ్మకు అక్షరమాల'ను
# విజయవంతం చేయాలి

**భీమారం, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు చేపట్టిన ఉల్లాస్ కార్యక్రమంలోని అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఓబీలు, వీవోఏలకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ నిరక్షరాస్యులను గుర్తించి వారికి చదువు నేర్పించడం కోసం వలంటీర్లను గుర్తించి ఉల్లాస్ యాప్‌లో నమోదు చేశామన్నారు. ప్రతి గ్రామ సంఘం నుంచి ఇద్దరు ఓబీలకు, వీవోఏలకు శిక్షణ పొందిన సీఆర్‌పీలు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని అక్షర కేంద్రాల ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. అంకిత భావంతో అందరు కలిసి పని చేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టాలన్నారు. నిరక్షరాస్యులు చదువు నేర్చుకోవడం ద్వారా సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని, వారి పనులు వారే స్వయంగా చేసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం, ఏపీఎం శ్రీనివాస్‌గౌడ్, మహిళ సమాఖ్య అధ్యక్షురాలు సుజాత, ఎంపీడీవో కార్యాలయం సూపరింటెండెంట్ సంజీవస్వామి, డీఆర్‌పీ సుమన్ పాల్గొన్నారు.

# సమస్య పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

**ఆదిలాబాద్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
ప్రతి ఒక సమస్య పట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం నిర్వహించారు. 32 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవించినట్లు తెలిపారు. ప్రతి ఒక్క సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఆదేశాలు ఇచ్చారు. సమస్యలను విన్నవించుకున్న వారిలో భూ సమస్యలు, ఫోర్జరీ సమస్యలు, అన్నదమ్ముల కుటుంబ తగాదాలు, వివిధ కేసులకు సంబంధించిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీకి ప్రజలు నేరుగా తెలియజేశారు. సుదూర ప్రాంతాల ప్రజలు జిల్లా ఎస్పీ గారికి సమాచారం అందించాలన్న సమస్యలను విన్నవించాలన్న మెసేజ్ యువర్ ఎస్పీ అనే కార్యక్రమం ద్వారా ప్రారంభించబడిన 8712659973 నెంబర్‌కు వాట్సప్ ద్వారా సమాచారం కాని, ఫిర్యాదులను కాని తెలియజేయవచని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి

**జన్నారం, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**



రైతులకు ఎరువులు విత్తనాల దుకాణాల్లో నాణ్యమైన విత్తనాలనే అమ్మాలని జన్నారం ఇన్చార్జి వ్యవసాయ శాఖ అధికారి అంజిత్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎరువుల దుకాణాల యజమానులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు సలహాలు, సూచనలు చేశారు. ఎరువుల దుకాణాలలో నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలని, బ్లాక్ బోర్డ్ ఏర్పాటు చేయాలని, అధిక ధరలకు విత్తనాలు అమ్మ వద్దని అమ్మితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈపాస్ మిషన్లో ఉన్న వివరాలతో గ్రౌండ్ లెవెల్ స్టాక్ వివరాలు సమానంగా ఉండాలన్నారు. లైసెన్సులు, బిల్ బుక్ ల పైన వ్యవసాయ అధికారి సంతకం తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరి దగ్గర సీడ్ సేల్ సర్టిఫికెట్ ఉండాలన్నారు. అలాగే విత్తనాలను కొనుగోలు చేసే రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు త్రిసంధ్య, దివ్య, సాయి, లవన్, అక్రమ్, ఎరువుల దుకాణాల యజమానులు పాల్గొన్నారు.



## వరద రక్షణ కిట్లను
# అందజేసిన కలెక్టర్

**నిర్మల్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులకు, భారీ వర్షాలు, వరదలు సంభవించినప్పుడు ఉపయోగపడే రక్షణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే రోజుల్లో వర్షాలు, వరదల నుంచి రక్షణ పొందేందుకు ఈ కిట్లు ఉపయోగపడతాయని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడుకునేందుకు అవసరమయ్యే పరికరాలు ఈ కిట్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, మండల ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాగా చదువుకుంటేనే
# విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**మామడ, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు చక్కగా చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, అలాగే సమాజంలో గౌరవం లభిస్తుందని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రవి కిరణ్ అన్నారు. సోమవారం మండలంలోని పొన్కల్ గ్రామంలో తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మామడ కళాశాలలో చదువుతున్న విద్యార్థులను తప్పనిసరిగా పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. పొలం నాటు వేసిన నుంచి ప్రతి రోజు మనం దాని వద్దకు వెళ్లి వివిధ పనులు చేసి కోత దశకు వచ్చే వరకు దాన్ని ఏ విధంగా కాపాడుకుంటామో అలాగే మన పిల్లల కాపాడుకోవాలని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, నాయకులు అధ్యాపకులు పాల్గొన్నారు.



# జైనథ్ ఘటనపై ఉట్నూర్‌లో ఆగ్రహ జ్వాలలు

**ఉట్నూర్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
కులదురహంకారంతో చిత్రహింసలకు గురి చేయడమే కాకుండా హత్య చేసేందుకు ప్రయత్నం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఐటీడీఏ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఐటీడీఏ ఇంచార్జ్ పీఓ యువరాజ్ మర్మట్‌ను కలిసి సమస్యపై వివరించి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైనథ్‌కి చెందిన ఆదివాసీ అమ్మాయి గేడం సోని అదే గ్రామానికి చెందిన విజయ్ రెడ్డి అనే వ్యక్తి ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇదిలా ఉంటే గత నెలలో విజయ్ రెడ్డి, అశోక్ రెడ్డి, భూమక్క ముగ్గురు కలిసి 3 రోజుల పాటు ఒక గదిలో గిరిజన మహిళను బందించి చిత్రహింసలు పెట్టి కులం పేరుతో దుషించి పురుగుల




మందు నోట్లో పోసి చంపేందుకు యత్నించారన్నారు. వరకట్నం కోసం వేధించారని పేర్కొన్నారు. ఈ ఘటన జరిగి సుమారుగా 20 రోజులు కావస్తున్నా పోలీసులు నిందితులను అరెస్ట్ చేయలేదని ఆరోపించారు. విజయ్ రెడ్డిది అగ్రకులమని, అధికార పార్టీ, డబ్బులు ఉన్నాయని పోలీసులు ఆయన్ని రక్షించే ప్రయత్నం చేస్తున్నారని అనుమానాలు ఉన్నాయని, పోలీసులు విచారణ పేరుతో కాలయాపన చేయకుండా నిందుతులని తక్షణమే అరెస్ట్ చేయాలని, బాధిత ఆదివాసీ మహిళకు తగు న్యాయం చేయాలని, నిందితుల పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆత్రం కిష్టన్న, సహాయ కార్యదర్శి సక్కు నాయకులు రామకృష్ణ, ధర్మ, మడవి జైతు పటేల్, చిక్రం లింగు, కిషన్, చంపత్ రావు, నాగిరావ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ
# సమర్థవంతంగా నిర్వహించాలి

■ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**మంచిర్యాల, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)** రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పత్తి, వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని, ఇందులో భాగంగా రైతులు సాగుచేసిన పంటను కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పత్తి, వరి కొనుగోలు ప్రక్రియ రాష్ట్రంలో సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేపట్టాలని, సరిహద్దుల వద్ద అక్రమ రవాణాను అరికట్టాలని తెలిపారు. 2025-26 ఖరీఫ్ సీజన్ పంటలైన వరి, మక్కజొన్న, పత్తి కొనుగోలు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువచ్చే సమయంలో పాటించవలసిన నిబంధనలపై రైతులకు అవగాహన కల్పించాలని, రైతుల వివరాలు స్పష్టంగా ట్యాబ్ లలో నమోదు చేసి చెల్లింపు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. రాష్ట్రంలో 8 వేల 450 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో 6 వేల 838 కేంద్రాలు ఇప్పటికే ప్రారంభించామని, ఇంకా 1 వేయి 614 కేంద్రాలు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. అధికారుల సూచనల ప్రకారం నవంబర్ 3, 4 వారాలు కీలక సమయంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ముందుగా పంటల కొనుగోలుకు సంబంధించి నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అధికారులు వాతావరణ పరిస్థితులను పరిశీలిస్తూ, కొనుగోలు ప్రక్రియ వేగంగా చేయాలని, రైతులకు చెల్లింపులు త్వరితంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూలీల లభ్యత, రవాణా సమస్యలు, చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు, తేమ శాతం నియంత్రణ చర్యలు సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని, పంటలను సమయానికి కొనుగోలు చేయడానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటుందని, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని, కౌలుదారు రైతుల సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన పంట ఉత్పత్తులను కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలులో రైతుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 150, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 97, డి. సి.ఎం.ఎస్. ఆధ్వర్యంలో 63, మెప్మా ఆధ్వర్యంలో 7 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సన్నరకం వడ్లకు బోనస్ ఇస్తున్నందున పొరుగు రాష్ట్రాల నుంచి జిల్లాలోకి ధాన్యం రాకుండా అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ



**కుభీర్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రమైన కుభీర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం డిప్యూటీ డిఎంహెచ్వో ఆకాష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించి వైద్యులకు పలు సూచనలు సలహాలు అందించారు. అనంతరం అస్పత్రి సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లతో సమావేశంలో ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రతి రోజు గ్రామంలో పర్యటించి ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని అన్నారు. దింతో ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అదే విదంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో తొమ్మిది సబ్ సెంటర్లు లో పని చేసే వారు తప్పనిసరిగా సమయ పాలనా పాటించి వైద్య సదుపాయాలు అందించేలా నీకు చూడాలని తెలిపారు. దీంతో సబ్ సెంటర్‌లో విధులు నిర్వహించే సిబ్బంది ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సబ్ సెంటర్లో విధులు నిర్వహించి అక్కడి నుండి నాలుగు గంటల వరకు ఫీల్డ్ వర్క్ చేసేలా చూడలని తెలిపారు. ఆసుపత్రి చుట్టూ ప్రహరీ లేకపోవడంతో వర్షాకాలంలో వర్షపు నీరు ఆసుపత్రి చుట్టూ విధులు నిర్వహించే వైద్యులకు, ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బందులు వస్తున్నాయన్నారు. ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రహరీ నిర్మించేందుకు ధనవంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు విజయ్. ప్రణయ్, అస్పత్రి సిబ్బంది ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులున్నారు.



## విద్యార్థి వాటర్ బాటిల్‌లో యూరిన్

### తోటి విద్యార్థుల ఘాతుకం..
### తాగిన విద్యార్థికి ఇన్‌ఫెక్షన్
### పోలీసులకు విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదు

**కాగజ్‌నగర్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)** విద్యార్థి నీళ్ల బాటిల్‌లో తోటి విద్యార్థులు యూరిన్ పోశారు. ఈ ఘటన కొమురం భీం జిల్లా కాగజ్‌నగర్‌లోని మహాత్మ జ్యోతి బాపులె హాస్టల్‌లో చోటుచేసుకుంది. హనీష్ అనే 7వ తరగతి విద్యార్థి బాటిల్‌లో తోటి విద్యార్థులు యూ రిన్ పోశారు. ఆ నీళ్లు తాగడంతో హనీష్‌కి ఇన్‌ఫెక్షన్ అయింది. తల్లిదండ్రులు ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యులు పరీక్షించి వాటర్ ప్రాబ్లం వల్లనే అని తేల్చారు. తల్లింద్రులు విద్యార్థిని గట్టిగా అడ్డగా.. అసలు విషయం చెప్పారు. దీంతో పేరెంట్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇందుకు కారకులైన తోటి స్టూడెంట్స్‌పై చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఘటన అక్కడున్న స్థానికులు కలవరపాటుకు గురిచేసింది. విషయం తెలిసి మిగతా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

### తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్

**ఆసిఫాబాద్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)** లంబాడి లను ఎస్టీ జాబితా నుండి తొల గించాలని తుండు దెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవవిజయ్ అ న్నారు. సోమవారం కెరమెరి మండలంలో ఛలో ఉట్నూర్ ఆదివాసీ ధర్మ యుద్ధం పోస్టర్లను స్థానిక ఆదివాసీ సంఘాల నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొల గించాలనే ప్రధాన లక్ష్యంతో ఈ నెల 23న ఉట్నూర్ ఎంపీడీవో మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు. జిల్లా నుంచి ఆదివాసీ గిరిజనులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

## సోనాలలో ఇందిరమ్మ గృహ ప్రవేశాలు



**బోథ్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)** సోనాల మండల కేంద్రంలో మొదటి విడత ఇందిరమ్మ గృహాలు పూర్తయిన నేపథ్యంలో లబ్ధిదారులతో కలిసి కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ నూతన గృహప్రవేశం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన మండలం అయినప్పటికీ 10 కోట్ల 20 లక్షల రూపాయలతో 204 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి మొదటి దశ నిర్మాణాలు పూర్తి చేస్తున్నామని త్వరలోనే మరిన్ని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి సోనాల మండల సర్వతోముఖాభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. నూతన మండలంలో తహసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, మండల రిసోర్స్ సెంటర్, ఐకెపి కార్యాలయాలతో పాటు మిగితా ప్రభుత్వ నూతన కార్యాలయాలకు, జూనియర్ కళాశాల, సెంట్రల్ లైటింగ్‌తో పాటు రోడ్డు నిర్మాణం ప్రధాన సమస్యలకు త్వరలోనే నిధులు మంజూరు చేయించి అభివృద్ధికి బాటలేస్తామని, పర్వత ప్రాంతాలలో ఉన్న గిరిజనులకు మాజీ ఎంపీ సోయం బాపూరావు సహకారంతో ఐటీడీఏ ద్వారా ప్రత్యేక ఇండ్లు మంజూరు కోసం కృషి చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, వైస్ చైర్మన్ ఆడే వసంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, విచార్ విభాగ్ కన్వీనర్ తుల అరుణ్, గాజుల పోతన్న, చెట్లపల్లి అనిల్, చట్ల ఉమేష్, భత్తుల రమేష్, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన్నారం ఇంచార్జీ ఏవోగా అంజిత్

**జన్నారం, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)** దండేపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి అంజిత్ కుమార్ సోమవారం జన్నారం మండల వ్యవసాయ శాఖ ఇంచార్జీ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. జన్నారం ఏవో సంగీత సెలవుపై వెళ్లడంతో, అంజిత్ కుమార్‌కు అదనపు బాధ్యతలు అప్పగించినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. తాను రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను పరిష్కరిస్తానని అంజిత్ పేర్కొన్నారు.



# రక్తహీనతతో బాలింత మృతి



**వాంకిడి, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)** మండలంలోని చిచ్చు పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఖాతిగూగ గ్రామానికి చెందిన గిరిజన బాలింత మాడావి మారుబాయి (21) సోమవారం తీవ్ర రక్తహినతతో బాధపడుతూ మృతి చెందింది. స్థానిక వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం 8 నెలల గర్భవతి అయిన మారుబాయికి నాలుగు రోజుల క్రితం తీవ్ర రక్తస్రావం కావడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి వైద్యం అందించారు. కానీ అప్పటికే ఆమె గర్భం కోల్పోయింది. ఇదే క్రమంలో ఆమె తీవ్ర అనారోగ్యానికి గురైంది. దీంతో సోమవారం ఉదయం కుటుంబ సభ్యులు హాస్పిటల్ తరలించేందుకు 108 అంబులెన్స్ కు ఫోన్ చేశారు. అయితే ఖాతిగూడ గ్రామానికి వెళ్లేందుకు సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో మారుబాయిని ఎత్తుకొని మూడు కిలోమీటర్లు కాలినడకన కుటుంబ సభ్యులు తీసుకొచ్చి చౌహాన్ గూడ లో 108 అంబులెన్స్ ఎక్కించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి. చేర్పించే లోపు మారుబాయి చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. గ్రామానికి సరైన రోడ్డు లేకపోవడంతోనే మారుబాయికి సకాలంలో వైద్యం అందలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు వేయించాలని పాలకులను పలుమార్లు కోరినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



**మంచిర్యాల, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం సారంగపల్లి గ్రామానికి చెందిన బచ్చలి ప్రవీణ్ కుమార్ మండలంలోని తుర్కపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో మినీ అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణంలోని రడగంబాల బస్తీకి చెందిన ఇల్లందుల రాజమణి తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ తన దరఖాస్తులో అడ్డా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. చెన్నూర్ మండలం ఆస్నాద్ గ్రామానికి చెందిన రామిళ్ళ ప్రమీల తనకు 2013లో ప్రభుత్వం భూమిని పట్టా ఇచ్చిందని, ఇట్టి పట్టాను డిజిటలైజ్ చేసి నూతన పట్టా పాస్ పుస్తకం మంజూరు చేసి తనకు భూమిని చూపించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గవ్వల శంకరయ్య మండలంలోని రెబ్బెనపల్లి గ్రామ శివారులో తన తల్లి నుండి వారసత్వంగా వస్తున్న భూమికి పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని అశోక్ రోడ్ ప్రాంతానికి చెందిన బెజ్జంకి రమ తన భర్త కంచరీ పని చేస్తూ కుటుంబాన్ని పోషించే వారిని, తనకు పక్షవాతం రావడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని, భర్తకు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం గుడిపేట గ్రామానికి చెందిన ఆసరి రాజలక్ష్మి నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కాసర్ల శ్రీనివాస్, మంచు శంకర్ లు తమ దరఖాస్తులో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు దివ్యాంగ పింఛన్ ఇప్పించాలని, ప్రతి నెల సదరం శిబిరాలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు కృషిచేసి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.




### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం
## రాష్ట్ర కార్యదర్శిగా బండారి సతీష్
### జిల్లా ప్రధాన కార్యదర్శిగా యల్లా పోతారెడ్డి

**ఆదిలాబాద్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా మాజీ కౌన్సిలర్, మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జిల్లా అధ్యక్షులు బండారి సతీష్‌ను, అదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా యల్లా పోతారెడ్డిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేసారు.తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకులకు వీరు కృతజ్ఞతలు తెలిపారు.

## సహజ కోకిలకు కొవ్వొత్తుల నివాళి

**లోకేశ్వరం, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ధర్మోర గ్రామంలో గాంధీ విగ్రహం ఎదుట తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన గాత్రంతో ఉద్రూతలు ఊగించిన కవి గాయకులు అందె శ్రీ సోమవారం పరమపదించడం జరిగింది. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధర్మోరలో క్యాండిల్ వెలిగించి..వారి ఆత్మ శాంతించాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఛైర్మన్ యం ఆంజనేయులు, ఒడ్డెన్న, మెడికల్ రవి, దేవా గౌడ్, అఖిలేష్, శ్రీనివాస్, మత్యం, కిరణ్, అల్తాఫ్, ముత్యం తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా క్వార్టర్ల కేటాయింపు



**మందమర్రి, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
ఏరియాలోని ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు సింగరేణి ఎన్సీడబ్ల్యుఏ ఉద్యోగులకు పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించినట్లు సింగరేణి ఏరియా సీనియర్ పర్సనల్ అధికారి ఎం.కార్తీక్ తెలిపారు. సోమవారం ఏరియాలోని సిఈఆర్ క్లబ్‌లో క్వార్టర్ల కొరకు దరఖాస్తు చేసుకున్న కార్మికులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియాలకు 107 క్వార్టర్‌లను ప్రకటించగా, వీటికి 87 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి, సీనియార్టీ ప్రకారం 18 మంది ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సీనియర్ పర్సనల్ అధికారి వంశీ, మేనేజ్మెంట్ ట్రైనీ (సివిల్) రాజు, ఏరియా పర్సనల్ విభాగం సిబ్బంది, ఎస్ అండ్ పిసి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్య కోసం కృషి చేసిన వ్యక్తి అబుల్ కలాం



**ఆదిలాబాద్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్ అన్నారు. ఆయన అసలు పేరు మొహియుద్దీన్ అహ్మద్, అని అబుల్ కలాం అనేది ఆయన బిరుదు, ఆజాద్ అనేది కలం పేరు అని తెలిపారు. నవంబర్ 11న అజాద్ జయంతి సందర్భంగా భారతదేశంలో జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవడం అనవాయితీ వస్తోందన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బాలక్ మందిర్ ఉన్నత పాఠశాలలో జావా, బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ, బేస్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు అబుల్ కలాం అజాద్ ప్రాముఖ్యత గురించి నిర్వహించిన వ్యాసరచన పోటీలలో సాజిద్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉర్దూ సేవలందిస్తున్న ఉపాధ్యాయులను, కవులను సన్మానించారు. అనంతరం సాజిద్ ఖాన్ మాట్లాడుతూ అబుల్ కలాం అజాద్ భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడిగా, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం తర్వాత భారతదేశపు మొదటి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి, విద్యా వ్యవస్థ పటిష్టతకు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. దేశ విద్యా వ్యవస్థను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని, విద్య ప్రాముఖ్యతకు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



### పత్తి, వరి ధాన్యం కొనుగోలు
## సమర్థవంతంగా చేపట్టాలి
### పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**ఆసిఫాబాద్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని, ఇందులో భాగంగా రైతులు సాగుచేసిన పంటను కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ పత్తి, వరి కొనుగోలు ప్రక్రియ రాష్ట్రంలో సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేపట్టాలని, సరిహద్దుల వద్ద అక్రమ రవాణాను అరికట్టాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా వ్యవసాయ, రవాణా, మార్కెటింగ్, పౌరసరఫరాలు, గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కొరకు 40 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలు ఎత్తైన ప్రదేశాలలో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో గోనె సంచులు, ప్యాడి క్లీనర్లు, ట్యాబులు, టార్పాలిన్ కవర్లు సమకూర్చడం జరిగిందని, రైతుల కొరకు తాగునీరు, నీడ, మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పత్తి కొనుగలు ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ అధికారి అశ్వక్ అహ్మద్, వ్యవసాయ శాఖ అధికారి వెంకటి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, రవాణా శాఖ అధికారి రామ్ చందర్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అనంతలక్ష్మి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# గోండి భాష, సంస్కృతి బతికించడంలో కళాకారుల పాత్ర కీలకం

**ఆదిలాబాద్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
రోజురోజుకు అంతరించిపోతున్న గోండి భాషను బ్రతికించడంలో గోండి భాష, సంస్కృతినీ కాపాడటంలో కళాకారుల పాత్ర ఎంతో ముఖ్యమని గోండి భాష రచయిత తొడసం కైలాస్ అన్నారు. ఆదివారం రూరల్ మండలంలోని చించుఘాట్ గ్రామానికి చెందిన ఖీక్రీ కళాకారుడు కుమ్రం శంభు, వారి సతీమణి కుమ్ర లక్ష్మిని, డప్కి కళాకారుడు కుమ్ర రాముని, డోల్కి కళాకారుడు కుమ్ర విఠల్‌ని, పాటకు కోరస్ ఇచ్చే కుమ్ర సుశీలని, గేడం సూర్యభాన్ ను కైలాస్ దంపతులు శాలువాతో సన్మానించి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తొడసం కైలాస్ మాట్లాడుతూ... తమ పూర్వీకుల నుండి తరతరాలుగా వారసత్వంగా వస్తున్న ఖీక్రీ కళను బతికిస్తూ ముందుతరాల వారికి ఖీక్రి కళ శిక్షణ అందజేస్తున్న కుమ్రశంభుకు ధన్యవాదాలు తెలిపారు. భాష బతికి ఉండడంలో కథలు పాటలు ఎంతో ముఖ్యమని తెలిపారు. అలాగే చించుఘాట్ గ్రామస్తులు అందరూ కలిసి తొడసం కైలాస్ దంపతులకు చీరే సారేతో సత్కరించారు. అనంతరం తొడసం కైలాస్ తాను గోండి భాషలోకి అనువదించిన సోభత ఖడి పుస్తకాన్ని గ్రామస్తులందరికీ అందజేశారు.



# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి



### కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్

**ఆసిఫాబాద్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డేవిడ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుంచి దరఖా స్తులను స్వీకరించారు. కెరమెరి మండల ధనోరా గ్రామానికి చెందిన బాలు తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. కెరమెరి మండలం పిప్పిరి గ్రామానికి చెందిన ఎల్లక్క తాము సాగు చేసిన కంది, మొక్కజొన్న పంటలు భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్నాయని, నష్టపరిహారం ఇప్పించాలని కోరు తూ దరఖాస్తు అందజేశారు. కాగజ్‌నగర్ పట్టణాని కి చెందిన అన్వర ఉల్లా హక్ తన పేరిట పట్టాగల భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కోరారు. జైనూరు మండలం పానపటార్ గ్రామానికి చెందిన గిరిజన రైతులు ప్రధానమంత్రి జన్‌మన్ పథకం కింద పక్కా ఇళ్లు మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. కౌటాల మండల కేంద్రానికి చెందిన ముత్తయ్య మండల కేంద్రంలోని వారసంత లో స్వచ్ఛభారత్ కింద నిర్మించిన మూత్రశాలలకు సంబంధించిన బిల్లులు మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. వాంకిడి మండల కేంద్రానికి చెంది న దుర్గం శ్యాంరావు ఏజెన్సీ ప్రాంతాల్లో పోడు భూములు సాగు చేస్తున్న షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనకబడిన తరగతుల వారికి పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మా ట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సంబం ధిత అధికారులు పాల్గొన్నారు.



## హనుమాన్ ఆలయంలో శిఖర పూజ

**ముథోల్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
కుంటాల మండలంలోని పోలా గ్రామంలో వీరాంజనేయ స్వామి ఆలయంలో సోమవారం నంది లింగం శిఖర ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పూజారి జ్ఞానేశ్వర్ రాజు ఆధ్వర్యంలో ఉదయం నుండే యజ్ఞం పూజా కార్యక్రమాలు నిర్వహించి విగ్రహాలను ప్రతిష్ట చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు.

### మద్దతు ధర కల్పించేందుకే
## కొనుగోలు కేంద్రాలు



**మామడ, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
వరి ధాన్యం పండించిన రైతుకు మద్దతు ధర కల్పించేందుకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమా రెడ్డి అన్నారు. సోమవారం మామడ సోన్ మండలంలోని వివిధ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలను వేగంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీనివాస్, స్థానిక నాయకులు ఉన్నారు.

## నటీనటుల సంక్షేమానికి కృషి



**నిర్మల్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ సినీ అసోసియేషన్ అండ్ టీవీ ఆర్టిస్టల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు పాయం శంకర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాలులో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా లఘు చిత్రం హీరో హాస్యనటుడు ఆర్ఎస్ నంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ షూటింగ్ సమయంలో కళాకారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కళాకారులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నరేష్ వర్మ, కళాకారులు పాల్గొన్నారు.

## ఆరుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

**ఖానాపూర్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని వెంకట్‌సాయి లాడ్జీలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ సోమవారం తెలిపారు. ఆరుగురు పేకాట ఆడుతుండగా దాడి చేసి పట్టుకున్నామని ఈ దాడిలో 35600, ఆరు సెల్ఫోన్లు, ఒక మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్నామని, మరో ఇద్దరు పరారీలో ఉన్న వారికోసం గాలిస్తున్నామని చెప్పారు.

### శ్రీ విఠలేశ్వర ఆలయంలో
## సప్తాహ వేడుకలు



**కుభీర్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలోని మరో పండరీపురంగా వెలుగొందిన శ్రీ విఠలేశ్వర ఆలయంలో మంగళవారం నుండి తాళ సప్తాహ వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఆలయ కమిటీ, గ్రామంలోని మున్నూరు కాపు యాదవ, ఆర్యవైశ్య సంఘాలతో పాటు వివిధ కుల సంఘాల సహకారంతో ఏడు రోజులపాటు ఈ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. అతి పురాతనమైన ఈ ఆలయంలో అనాదిగా ఈ వేడుకలు కొనసాగుతూ వస్తున్నాయి. ఏడు రోజుల పాటు ఆలయంలో నిత్య పూజలతో పాటు భజనలు, కీర్తనలు, హరి పాట్, తదితర కార్యక్రమాలు కొనసాగుతాయని ఆలయ కమిటీ తెలిపింది. చివరి రోజైన 18వ తేదీ మంగళవారం తెల్లవారుజామున ఆలయంలో కాకడ హారతి, స్వామివారికి అభిషేకం పుష్పార్చన నూతన పట్టు వస్త్రాల సమర్పణ అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పల్లకి ఊరేగింపు, కాల కీర్తన కార్యక్రమం కన్నుల పండుగ కొనసాగనుంది. ఈ సందర్భంగా నిర్వహించే జాతరకు పరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర నిర్మల్ జిల్లాలోని ఆయా మండలాల ప్రజలు స్వామివారిని దర్శించుకుంటారు. ఇక్కడ నిర్వహించే మహా అన్నప్రసాద కార్యక్రమానికి వేలాదిగా భక్తులు తరలివచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తారు. భక్తులు కొంగు బంగారంగా కొలిచే పాండురంగడి చెంత ఈ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగనున్నాయి. ఆలయాన్ని కమిటీ ముస్తాబు చేసింది.

## సమస్యలుంటే నిర్భయంగా ఫిర్యాదు చేయండి

**నిర్మల్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం పోలీ సుల ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ జానకి షర్మిల నిర్వ హించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదా రుల వద్ద నుంచి అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి పోలీ స్ శాఖ చర్యలు తీసుకుంటుందన్నారు. కుటుంబ సమస్యల తో పాటు ఆర్థికపరమైన సమస్యలు ఉన్నప్పటికీ పోలీస్ శాఖలు సంప్రదించాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ఉపేందర్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## లక్ష్య సాధనకు నిరంతర కృషి అవసరం



**ఆదిలాబాద్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
నిత్యం నేరాల నియంత్రణలో బిజీగా ఉండే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.. సోమవారం బార్ అసోసియేషన్ కార్యాలయానికి వచ్చి ఏపీపీ పరీక్షలకు హాజరు కానున్న అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. నిర్దేశిత లక్ష్య సాధనకు నిరంతర కృషి అవసరమన్నారు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చని, తప్పకుండా విజయం సాధిస్తామన్న పట్టుదల ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండ్రాల నగేష్, ప్రధాన కార్యదర్శి డీఎస్పీ శర్మ, పీపీలు ముస్కు రమణారెడ్డి, ఏపి రహీం, సంజయ్ వైరాగర్, డిఫెన్స్ కౌన్సిల్ ప్రధాన న్యాయవాది దాసరి గంగారాం, అమరేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### భీమన్న ఆలయంలో
## బండారు బశాంతం

**మామడ, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
మండలంలోని అనంతపేట గ్రామంలోని భీమన్న దేవాలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడినాయి. జాతర పురస్కరించుకొని దేవతా మూర్తుల విగ్రహాలను ఆలయం చుట్టూ ఊరేగిస్తూ బండారు బశాంతం ఆడారు. భక్తులు ప్రత్యేక పూజలు చేసి, ముడుపులు చెల్లించి తమ కుటుంబాలను చల్లగా చూడాలని భీమన్న స్వామిని వేడుకున్నారు. ఆలయ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన అగ్ని గుండంలో వందలాది మంది భక్తులు నడిచారు. వివాహాలు, సంతానం, ఇతర సమస్యలు ఉన్నవారు ఈ అగ్ని గుండంలో నడిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల అపార నమ్మకం. మండలంతో పాటు వివిధ మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, నాయకులు, యువకులు, ఆయా గ్రామాల ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

### జన్నారం ఎఆర్ఓగా
## లక్ష్మీనారాయణ బాధ్యతల స్వీకరణ

**జన్నారం, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**



కవ్వాల్ టైగర్ జోన్ జన్నారం జన్నారం అటవీ డివిజన్ అధికారిగా లక్ష్మీనారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. అక్రమ కల్ప రవాణా ప్రత్యేక ఏర్పాటు చేస్తామన్నారు. అడవి జం తువుల పరిరక్షణ ధ్యేయంగా పని చేస్తామన్నారు. అక్ర మంగా కలప రవాణా చేసిన అక్రమ కలప నిలువ వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అటవీ జంతువుల పరిరక్షణ దేయంగా పనిచేస్తామన్నా రు. అడవుల రక్షణ అడవి జంతువుల రక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు.. అందరి సహకారంతోనే అడవుల సంరక్షణ సాధ్యమవుతుందన్నారు.



## దాతృత్వం చాటుకున్న కుటుంబం
# స్మశానవాటికకు ఎకరం భూమి విరాళం

**ఆదిలాబాద్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
చివరి మజిలికి శ్మశానవాటిక లేదని ఎకరం భూమిని కేటాయించి ఓ కుటుంబం దాతృత్వం చాటుకుంది. ఆదిలాబాద్ జిల్లా అనుకుంట గ్రామానికి చెందిన రావుల మల్లయ్య, బండి నర్సింహులు కుటుంబ సభ్యులు గ్రామ పెద్దల సమక్షంలో స్మశానవాటికకు ఎకరం భూమిని విరాళంగా ఇచ్చారు. ఇందుకు సంబంధించిన పత్రాలను సోమవారం జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. అనుకుంటకు స్మశాన వాటిక లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తమవంతుగా రూ. లక్షల విలువైన భూమిని స్మశానవాటికకు అందజేస్తున్నట్లు దాతలు పేర్కొన్నారు. వైకుంఠ ధామంను మున్సిపల్ నిధులతో అభివృద్ధి చేయాలన్నారు.

## లోక్ అదాలత్‌లో ఎక్కువ
# కేసులు పరిష్కరిద్దాం



**నిర్మల్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 15న నిర్వహించే లోక అదాలత్‌లో జిల్లాలో ఎక్కువ కేసులు పరిష్కరించేలా కృషి చేయాలని జిల్లా న్యాయమూర్తులు శ్రీవాణి రాధిక అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి లోక్ అదాలత్ కేసుల పరిష్కారం పై సమావేశం నిర్వహించి కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. చిన్నచిన్న కేసులని లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని దీనివల్ల ప్రజలకు న్యాయం జరుగుతుందని, ఇప్పటివరకు పరిష్కరించిన కేసుల వివరాలు వివరించి పోలీస్ శాఖ సహకారం అందించాలని సూచించారు.

## వందశాతం ఉత్తీర్ణత కోసం
# వంద రోజుల ప్రణాళిక

**ఉట్నూర్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
రాబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో గిరిజన విద్యార్థులు వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఐటీడీఏ అడుగులు వేసింది. ఇందులో భాగంగా మిషన్ లక్ష్యం అనే ప్రత్యేక కార్యచరణతో ఈ నెల 1న ఐటీడీఏ పరిధిలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆశ్రమాల్లో చదువుకునే గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రారంభించింది. వందశాతం ఉతీర్ణత కోసం.. ఐటీడీఏ అధికారులు వంద రోజుల ప్రణాళికలతో అమలు చేస్తుంది. ఉమ్మడి జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ కింద ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆశ్రమ పాఠశాల లు నడిపిస్తున్నారు. ఇందులో సుమారుగా వేల మంది గిరిజన విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇందులో పదో తరగతి విద్యార్థులు ఆదిలాబాద్‌లో 45 ఆశ్రమ స్కూళ్లలో 1685, ఆసిఫాబాద్‌లో 37స్కూళ్లలో 1312, మంచిర్యాలలో 15 స్కూళ్లలో 432, నిర్మల్‌లో 13 స్కూళ్లలో 439 మొత్తం 110 గిరిజన ఆశ్రమ స్కూళ్లలో 3868 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వందశాతం ఉతీర్ణత కోసం.. ఐటీడీఏ అధికారులు వంద రోజుల ప్రణాళికలతో అమలు చేస్తుంది.

# రైతులను విస్మరిస్తున్న బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలు

## మాజీ మంత్రి జోగు రామన్న ధ్వజం

**ఆదిలాబాద్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
సోయాబీన్ పంట కొనుగోళ్లలో వేలిముద్ర నిబంధనలను తొలగించి రైతులకు, రైతు కుటుంబాలకు సౌకర్యంగా ఉండే ఓటీపీ విధానం ద్వారా కొనుగోలు చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు జోగు రామన్న డిమాండ్ చేశారు. పత్తి కొనుగోలు విధంగానే సోయా కొనుగోలను ఓటిపి విధానం ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. సోమవారం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. రైతన్నకి అండగా ఉండాల్సిన స్థానిక బీజేపీ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్‌లు రైతులపై



దృష్టి సారించకుండా రాజకీయ స్వలాభిపేక్ష పై దృష్టి సారించడం సిగ్గుచేటు ధ్వజమెత్తారు. రైతులపై కనీస చిత్తశుద్ధి లేని ఎంపీ, ఎమ్మెల్యేలు అనవసర రాద్ధాంతం చేస్తూ అన్నదాతలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని, కేంద్రం పరిధిలోని ఫసల్ బీమా యోజన గురించి కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం దేనికి నిదర్శనమని జోగు రామన్న మండిపడ్డారు. తేమ శాతం నిబంధనలతో రైతులు ఓ వైపు అల్లాడుతుంటే... ఎంపీ, ఎమ్మెల్యే పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఫసల్ బీమా యోజన గడువు పూర్తయిన తర్వాత ప్రస్తుతం రాద్ధాంతం చేస్తే ఫలితం ఏంటన్న ఆయన పథకం ప్రీమియం తామే కడతామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీపై ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. కేవలం స్వార్ధ రాజకీయాల కోసమే రైతులను వాడుకుంటున్నారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తడిసి ఉన్న సోయాను సైతం కొనుగోలు చేశామని, సోయా పంటకు తేమ నిబంధననే ఉండేది కాదని గుర్తు చేశారు. రైతులు అరిగోస పడుతుంటే... ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. రైతు సంక్షేమాన్ని విస్మరిస్తే ఎంపీ, ఎమ్మెల్యేలను రోడ్లపై తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజయ్, ఇజ్జగిరి నారాయణ, గంద్రత్ రమేష్, చెందాల రాజన్న, స్వరూప రాణి, ధమ్మా పాల్, వాగ్మారె ప్రశాంత్ పాల్గొన్నారు.

# గూడెంలో భారీగా పీడీఎస్ బియ్యం పట్టివేత



**చింతలమానేపల్లి, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
చింతల మానేపల్లి మండలం గూడెం గ్రామంలో నాలుగు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సోమవారం పట్టుకున్నట్లు సీఐ రాణా ప్రతాప్ తెలిపారు. జిల్లా ఎస్పీ కాంతిలాల్ ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా పీడీఎస్ బియ్యం రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని అరెస్టు చేసినట్లు సీఐ రాణా ప్రతాప్ తెలిపారు. చింతల మానేపల్లి మండలం బాలాజీ అనుకోడ గ్రామానికి చెందిన జంగారి సంజీవ్, బెజ్జూరు మండలం కృష్ణపల్లి గ్రామానికి చెందిన చండే మహేష్, కొట్రంగి రామయ్యలు ఎక్సెల్ బండ్లపై మహారాష్ట్రకు రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా, పట్టుకున్నట్లు తెలిపారు. 3ఎక్సెల్ బండ్లను స్వాధీనం చేసుకున్న పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఎస్సై రాజు కందూరి, హెడ్ కానిస్టేబుల్ మహమూద్, కానిస్టేబుల్ విజయ్, రమేష్ హెూంగార్డ్ శేఖర్ పాల్గొన్నారు.

# ఈ-చలానా పేరుతో రూ.2.39 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

**ఆదిలాబాద్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
వాట్సప్ నంబరుకు వచ్చిన ఈ-చలానా ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేసిన నిందితుడి ఖాతా నుంచి సైబర్ నేరగాళ్లు రూ. 2,39,866 నగదును కాజేశారు. ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్ స్పెక్టర్ బి. సునీల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. శాంతినగర్‌లో నివాసం ఉండే వ్యాపారి తుడం కాస్ శ్రీకాంత్ చరవాణి వాట్సప్ నంబరుకు ఆదివారం ఈ-చలాన్ ఏపీకే ఫైల్ వచ్చింది. దాన్ని అతను ఓపెన్ చేయగా అతని కారుకు సంబంధించి ఈ-చలానా, ఆధార్, పాన్ కార్డు నంబరు ఎంటర్ చేయాలని సందేశం వచ్చింది. దీంతో అతను వాటిని ఎంటర్ చేశాడు. అనంతరం వచ్చిన ఓటీపిని సైతం నేరగాళ్లకు పంపించాడు. దీంతో బాధితుడి తండ్రి ఖాతా నుంచి 9 విడతలుగా సుమారు రూ. 2.39 లక్షల నగదును నేరగాళ్లు కాజేశారు. ఈ మేరకు సోమవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

# అందే శ్రీ మరణం ప్రజా ఉద్యమాలకు లోటు




## సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేష్

**ఆదిలాబాద్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
ప్రజాకవి అందే శ్రీ అకాల మరణం తెలంగాణ రాష్ట్రానికి, ప్రజా ఉద్యమాలకు తీరని నష్టం అని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అన్నారు. ఆయన మృతికి సంతాపం తెలియజేస్తూ సోమవారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో సంతాప సభ జరిపారు. ఈ సందర్భంగా అందె శ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మల్లేష్ మాట్లాడుతూ... తెలంగాణ అధికారిక గీతాన్ని రాసిన అందే శ్రీ చిరస్థాయిగా ప్రజల గుండెల్లో జీవించి ఉం టారన్నారు. మాయమై పోతున్నాడమ్మా మనిషన్న వాడు అంటూ మనిషిలో నీ మానవత్వాన్ని వెలికి తీసే ప్రయత్నం చేశారన్నారు. బడికి పోయి అక్షరాలు నేర్వని అయన సమాజం అనే బడిలో అక్షరాలు నేర్చి అక్షరాలను ఆయుధాలుగా మలిచారన్నారు. కాకతీయ యూనివర్సిటీ నుండీ డాక్టరేట్ పొంది, అనేక అవార్డులు పొందిన వ్యక్తీ అని కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయ కులు బండి దత్తాత్రి, రైతు నాయకులు లోకరీ పోశెట్టి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మంజుల, ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లంక జమున, కోవే శకుంతల, నాయకురాలు పోచ్చక్క, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అగ్గిమల్ల స్వామి, జిల్లా కమిటీ సభ్యులు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవినీతిని నిరూపిస్తాం

## మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు

**బెల్లంపల్లి, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో జరుగుతున్న అవినీతిని నిరూపిస్తామని బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. వార్డులలో కొంత మంది ఇందిరమ్మ ఇళ్ల ప్రెసిడెంట్ ఇస్తున్నారని, సీని యర్లను కలుపుకుపోవడం లేదని ఆరోపించారు. ఇం దిరమ్మ ఇళ్ల విషయంలో డబ్బులు తీసుకుంటున్నట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని చెప్పారు. ఎమ్మెల్యే వినోద్ పేరును వాడుకుంటూ ఇందిరమ్మ ఇళ్ళు, డబు ల్ బెడ్ రూమ్, భూముల కబ్జాల వ్యవహారాలను కొంతమంది నాయకులు చేపడుతున్నారని, వీరిని గుర్తించి ఎమ్మెల్యే వినోద్ సస్పెండ్ చేయాలని కోరారు. రోడ్డు వెడల్పు లోబాధితుల నుండి తీవ్రమైన వ్యతిరే కత వస్తుందని చెప్పారు. ఉపాధి కోల్పోయిన వ్యాపా రులకు సింగరేణి ఫంక్షన్ హాల్, ఆటో గ్యారేజీ, పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట, పద్మశాలి భవన్ వద్ద కల ఖాళీ స్థలంలో షాపులు పెట్టుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు. ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పట్టణంలోని గాంధీ చౌక్ రోడ్డు, కృష్ణ మందిర్ రోడ్డు, లాహెూటి రోడ్డు, డబ్బు సెట్ లైన్, పోలీస్ స్టేషన్ రోడ్లను కూడా వెడల్పు చేసి ఇబ్బందులు తీర్చేలా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వినోద్‌ను ఇళ్లల్లోకి డిన్నర్, లంచ్‌లకి పిలుస్తూ కొంతమంది నాయకులు అక్రమ వ్యవహారాలు చక్కదిద్దుకుంటున్నారని ఆరోపించారు. వెంటనే వీరిని గుర్తించి పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో తమను పార్టీ నుండి సస్పెండ్ చేసిన వెనక్కి తగ్గేది లేదని తేల్చి చెప్పారు. సమావేశంలో అఫ్జల్, జయరాం యాదవ్, పీక లక్ష్మణ్ తో పాటు పలువురు నాయకులున్నారు.

# పెంబి ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖనాపూర్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం పెంబి ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సందర్శించారు. ఆసుపత్రి నూతనంగా భవనంలోకి మార్చినాక అన్ని వసతులు సదుపాయాలు గిరిజన ప్రాంతానికి అందుబాటులోకి వచ్చాయని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినాక ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని వైద్య సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామని, వీటిని ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఎమ్మెల్యే స్వయంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగేల భూషణ్ ,వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, తదితరులు ఉన్నారు.






## మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

**ఆదిలాబాద్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**

మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్న కార్మికులకు అన్యాయం చేసేలా పథకాన్ని ప్రైవేటు వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే ఆలోచనను విరమించుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుంటాల రాములు అన్నారు. తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల పెండింగ్ వేతనాలు, బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో ఈనెల 24న కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్టు పేరొన్నారు. కార్యక్రమంలో నాయకులు సీతమ్మ, ఆశమ్మ, యశ్వంత్ రావు, లక్ష్మి, గంగయ్య, రేఖబాయి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు పత్తి దగ్ధం

**కన్నెపల్లి, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**

కన్నెపల్లి మండలంలోని వీరపూర్‌లో ప్రమాదవశాత్తు సోమవారం పత్తి దగ్ధమైంది. వీరపూర్ గ్రామానికి చెందిన మహిళా రైతు పడాల శ్రీమతి పంట చేనులో తీసిన పత్తిని ఇంటి వద్ద పెరట్లో నిల్వ చేసుకుంది. సుమారు 8 క్వింటాళ్ల పత్తి ప్రమాదవశాత్తు దగ్ధమైంది. బీడీ లేదా సిగరేట్‌లాంటివి పడేయడంతోనే తన పత్తి కాలిపోయిందని బాధితురాలు వాపోయింది.

## కుప్టి ఘాట్‌లో లారీ బోల్తా

**నేరడిగొండ, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కుప్టి ఘాట్ సెక్షన్‌లో సోమవారం అదుపుతప్పి లారీ బోల్తా పడ్డ ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. రాజస్థాన్‌కు చెందిన లారీ ఆగ్రా నుంచి హైదరాబాద్‌కు ఆలుగడ్డల లోడ్‌తో వెళ్తుంది. ఈక్రమంలో కుప్టి ఘాట్ వద్ద అదుపుతప్పి బోల్తా పడగా డ్రైవర్, క్లీనర్లకు గాయాలయ్యాయి. ఇద్దరు లారీలో ఇరుక్కుపోగా స్థానికులు బయటకు తీశారు.

## ఇరు వర్గాలపై కేసు నమోదు

**ఆదిలాబాద్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణంలోని నీలానగర్‌లో ఇంటి ముందు మురికి నీళ్లు పారిస్తున్నారని పరస్పరంగా దాడి చేసుకున్న ఇరువర్గాలపై కేసులు నమోదు చేసినట్లు టూటౌన్ సీఐ నాగరాజు సోమవారం తెలిపారు. అబ్దుల్ కలాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు సల్మాన్, సమీర్ అహ్మద్, జమ్ముపై, జహారా అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అబ్దుల్ కలాంతో పాటు మరో ముగ్గురిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## యువకుడి ఆత్మహత్య

**ముథోల్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**



అనారోగ్య సమస్యలతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ముథోల్‌లో చోటు చేసుకుంది. ఎస్సై బిట్ల పెర్సిస్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని మహాలక్ష్మీ గల్లీకి చెందిన కనకపురం రవి(35) రెండేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. అప్పటి నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. దీంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆదివారం ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రవి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఇందిరమ్మ ఇంటి స్థలంలో వివాదం

### ఇరువర్గాల మధ్య వాగ్వాదం.. ఒకరికి తీవ్ర గాయాలు



**పెంబి, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**

పెంబి మండలంలో ని మందపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి స్థలం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకున్నది. ఆ స్థలం తమదే అంటూ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు, కొంత భాగం స్థలం తమది ఉందని మరొకరి మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నది. ఎస్ఐ హన్మండ్లు వివరాల ప్రకారం.. మందపల్లికి చెందిన బొమ్మెన నర్సవ్వకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. పాత ఇంటిని కూల్చివేసి అదే స్థానంలో ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకుంటున్నది. ప్రస్తుతం పిల్లర్లు వేసుకొని బేస్‌మెంట్ కూడా నిర్మించుకున్నది. అదే గ్రామానికి చెందిన చిట్యాల లక్ష్మి నా స్థలంలోని కొంత భాగంలో ఇల్లు కట్టుకుంటున్నారని గత నెల 25న రెండు వర్గాల మధ్య వాగ్వాదం జరిగి ఒకరిపై ఒక రు దాడి చేసుకున్నారు. ఈ దాడిలో బొమ్మె న నర్సవ్వకు తీవ్ర గాయాలయ్యాయి. ఫిర్యాదులు స్వీకరించిన ఎస్ఐ చిట్యాల రాజేశ్, చిట్యాల లక్ష్మి, చిట్యాల పెద్దులు, చిట్యాల తిరుమలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సోమవారం తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో రమేశ్, ఎస్ఐలు ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల స్థలాలపై అభ్యంతరాలు ఉంటే చట్టబద్ధంగా అధికారులను ఆశ్రయించి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం నలుగురిని తహసీల్దార్ లక్ష్మణ్ ఎదుట బైండోవర్ చేశారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాన్ని అడ్డుకోవద్దని సూచించారు.

## అప్పుల బాధతో మహిళా రైతు ఆత్మహత్య

**కాసిపేట, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**



మండలంలోని కొత్త వరిపేటకు చెందిన గుండా శ్రీదేవి (38) అనే మహిళా రైతు అప్పుల బాధతో ఈనెల 5న ఆత్మహత్యాయత్నం చేయగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు కాసిపేట ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఆయన కథనం ప్రకారం శ్రీదేవి భర్త గుండా సుధాకర్ మంచిర్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రిలో వాచ్‌మెన్‌గా పని చేస్తుండ గా, శ్రీదేవి వ్యవసాయ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. తమకున్న ఎకరంన్నర భూమితో పాటు మరో ఎనిమిది ఎకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తుండగా బయట అప్పులు, లోన్‌లు సుమారు రూ.3 లక్షల వరకు కాగా తట్టుకోలేక ఈనెల 5న పురు గుల మందు తాగింది. వెంటనే 108 బెల్లంపల్లి ప్రభుత్వ అంబులెన్స్‌లో ఆస్పత్రికి, అక్కడి నుంచి మంచిర్యాల ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అదేరోజు మంచిర్యాల నుంచి ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందింది. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బైక్‌పై నుంచి పడి యువకుడి మృతి

**ముథోల్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**

బైక్ అదుపు తప్పి కింద పడిన ఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. ఎస్సై నాగభూషణం కథనం ప్రకారం.. తానూరు మండలం బెల్‌తరోడకు చెందిన కాసదత్తు(30) ఆదివారం రాత్రి బైక్‌పై దేగాం వైపు నుంచి స్వగ్రామానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో పట్టణ శివారులోని రాశి కాటన్ మిల్లు వద్ద బైక్ అదుపు తప్పి కిందపడ్డాడు. స్థానికులు 108లో పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## ప్రాణం తీసిన ఈత సరదా

**మంచిర్యాల, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**



లారీ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగించే యువకుడిని ఈత సరదా ప్రాణం తీసింది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన ఈటే రాజయ్య, శోభ దంపతుల కుమారుడు శ్రీకాంత్(30) లారీడ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న శ్రీకాంత్ కొద్ది రోజుల క్రితం డ్యూటీలో భాగంగా లారీపై చెన్నై వెళ్లాడు. లారీలోడ్‌తో తిరిగి వస్తున్న క్రమంలో సూర్యపేట జిల్లా గరిడేపల్లి మండలం మర్రికుంట సమీపంలో ఈ నెల 9న సాయంత్రం ఆగారు. సాగర్ ఎడమ కాలువ వద్ద కొందరు లారీ డ్రైవర్లు వంట చేసుకుంటుండగా మరి కొందరు స్నానానికి వెళ్లారు. శ్రీకాంత్ కాసేపు సరదాగా ఈత కొడుదామని కాలువలోకి దూకాడు. కొంత సమయం తర్వాత ఈత కొడుతున్న శ్రీకాంత్ కనిపించకుండా మునిగిపోయాడు. వెంటనే స్థానిక గరిడెపల్లి పోలీసులకు సమాచారం అందించగా ఘటనలానికి చేరుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం సాయంత్రం కాలువ సమీపంలోని ఓ కుంటలో శ్రీకాంత్ మృతదేహం లభ్యమైంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న గండిపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అనుమానాస్పదంగా వివాహిత మృతి

**దిలావర్‌పూర్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**



మండల కేంద్రానికి చెందిన మార్గం లలిత (30) అనే వివాహిత అనుమానాస్పదంగా మృతి చెందింది. ఎస్సై రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మృతురాలు తన ఇంట్లో ఆదివారం రాత్రి అపస్మారక స్థితిలో ఉన్న తరుణంలో ఫిర్యాదు రావడంతో పోలీసులు వెళ్లి పరిశీలించగా అప్పటికే మృతి చెందింది. రాత్రి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిర్మల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం లలిత మృతదేహాన్ని తమ తల్లిదండ్రుకు అప్పగించగా తమ స్వగ్రామం సిరిచెల్మకు తరలించి అంత్యక్రియలు పూర్తి చేశారు. కాగా మృతురాలి భర్త సురేశ్‌ను పోలీసులు విచారిస్తున్నారు. మృతి చెందిన లలితకు నాలుగు సంవత్సరాల కుమారుడు విశాల్ ఉన్నాడు. మృతురాలి సోదరుడు సుదర్శన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.




- 40 ఏళ్లు దాటిన ప్రతీ ఒక్కరిలోనూ ఆందోళన
- గ్యాస్ ట్రబుల్ సమస్యనూ హార్ట్ ఎటాక్‌గా భావిస్తున్న వైనం..
- మరణ వార్తలు విన్న వెంటనే డాక్టర్ల చెంతకు..
- సరైన వ్యాయామం లేకపోవడంతో అనారోగ్య సమస్యలు
- ఆందోళన వద్దంటున్న వైద్యులు.. గుండె జబ్బులకు వైద్యం ఉందని భరోసా




**ఆదిలాబాద్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**

ఆధునిక జీవనశైలి.. యువతకు పెనుముప్పుగా మారుతోంది. కొంత మంది యువకులు పుట్టుకతో వృద్ధులన్న శ్రీశ్రీ మాట.. ఇప్పుడు అందరికీ వర్తిస్తోంది. ఒత్తిడి, జీవన శైలి, కాలుష్యం..ఇలా కారణాలు ఏమైనా.. చిన్న వయసులోనే శరీరానికి ముసలితనం వచ్చేస్తోంది. పైకి మిలమిలా మెరిసిపోతున్నా.. లోపల అవయవాలన్నీ గుల్లబారిపోతు న్నాయి. రోజుకో గుండెపోటు.. అది కూడా యువతకే ఎక్కువ. ఇటీవల కాలంలో నిత్యం ఇలాంటి ఘటనలే.. ముఖ్యంగా కరోనా తర్వాత యువ గుండెకూ గాయాల పోటు తగులున్నది. 40 ఏళ్లలోపు వారు సైతం గుండె పోటు బారిన పడటం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. ఎవరైనా ఆత్మీయులు గుండెపోటుతో మరణించినా.. సెలబ్రిటీలు అలాంటి మరణాలకు గురైనా చాలా మంది తమలో తాము మదన పడుతున్నారు. ముఖ్యంగా 40 ఏళ్లు నిండిన వారిలో ఎన్నో సందేహాలు..! అప్పటికీ వైద్య పరీక్షలు పూర్తి చేసుకున్న వారు మరో సారి వైద్యుని వద్దకు వెళుతున్నారు. ఆపేసిన వాకింగ్‌ను తిరిగి మొదలు పెడుతున్నారు. ఆందోళనకు గురైన రోజున రేపటి నుంచి ఆహార నియమాలు పాటించడంతో పాటు, శారీరక శ్రమకు తగిన సమయం కేటాయించాలి. దురలవాట్లు మాను కోవాలి.. అంటూ కఠిన నిర్ణయాలు తీసు కుంటున్నారు. కానీ మూడు రోజుల తరువాత మామూలే..! హడావిడిగా వాకింగ్ షూ లు కొంటున్నారు. ఓ వారం పాటు వాకింగ్‌కు వెళుతున్నారు. తర్వాత వాటిని వదిలేస్తున్నారు. మళ్లీ ఏదో ఒక వార్త విన్నప్పుడు ఆందోళనలు పడ డం సర్వసాధారణంగా మారి పోయాయి. దీని కి తోడు ఇటీవల కాలంలో రియల్ ఎస్టేట్‌లో వచ్చిన అనూహ్య మార్పులు జిల్లాలో అనేక మంది ఉన్నత తరగతికి చెందిన వారి జీవి తాలు తల్లకిందులు చేశాయి. దీంతో ప్రైవేటు ఆసుపత్రుల్లో గుండెపోటుతో చేరే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇది ఏ స్థాయిలో ఉందంటే ఛాతిలో నొప్పిగా ఉందని ఏ ప్రైవేటు డాక్టర్ వద్దకు వెళ్లినా అడు తున్న మొట్ట మొదటి మాట రియల్ ఎస్టేట్‌లో ఎంత పెట్టుబడులు పెట్టావేంటీ..? అని అడుగుతున్నారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకో వచ్చు. మారుతున్న శారీరక సమస్యలు అందరినీ వ్యాయామానికి దూరం చేస్తున్నాయి. ముఖ్యంగా మహిళలు గతంలో ఇంట్లో వంటి చేసి..దుస్తులను ఉతికి..పల్లెల్లో అయితే పొలం పనులు కూడా చేసినా అలసిపోయే వారు కాదు. ప్రస్తుతం ఆధునిక ప్రపంచంలో చాలా పనులు ఎలక్ట్రానిక్ మిషిన్లే చేస్తున్నాయి. ముఖ్యంగా జీవితాల్లో వస్తున్న సమ స్యలు ప్రతి ఒక్కరిలోను ఆందోళనలను పెంచుతు న్నాయి. ఈ ఆందోళనల కార ణంగానే కడుపులో యాసిడ్‌లు ఉత్పత్తి జరిగి గ్యాస్ కారణంగా ఛాతీ పట్టే యడం సర్వసాధారణంగా మారుతున్నాయి. గ్యాస్ వచ్చిన ప్రతిసారీ ఛాతి నొప్పని చెబుతున్న వారి సంఖ్య గణనీ యంగా ఉంది. ఇటీవల కాలంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గత రెండు నెలల వ్యవధిలోనే దాదాపు 15మంది గుండె పోటుతో మృత్యువాత పడ్డారు. వీరిలో యుక్త వయస్సు గల వారితో పాటు ప్రముఖ వైద్యులు కూడా ఉండడం విస్మయానికి గురిచేస్తోంది.. ఏదైమైనా ఆరోగ్యమే మహాభాగ్యమని అంద రూ గుర్తుంచుకోవాలి. ఆరోగ్యం కంటే ఏదీ ముఖ్యం కాదనే విషయాన్ని కచ్చితంగా నమ్మాలి. ఎన్ని డబ్బులు సం పాదించినా.. ఎంత ఉన్నత హోదాలో ఉన్నా.. గుండె పోటు వస్తే ఎవరూ చేసేదేమీ లేదనే విషయం గ్రహించాలి.

- గుండెపోటుతో కన్నుమూసిన వాగ్గేయకారుడు అందెశ్రీ
- కవిత్వంతో ఉద్యమాన్ని రగిలించిన కంఠం మూగబోయింది !
- మహాప్రస్థానానికి ఏగిన తెలంగాణ ప్రజల లోక కవి
- ఆయన స్వస్థలం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రేబర్తి
- జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతంతో జగత్ ప్రసిద్ధి

నిర్మల్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం) ప్రజావాగ్గేయకారుడు, తెలంగాణ గీతరచయిత అందెశ్రీ (64) అలియాస్ నంది ఎల్లయ్య కన్నుమూశారు. సోమవారం తెల్లవారుజామున ఇంట్లో నిద్రిస్తుండగా గుండెపోటుకు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. అందెశ్రీ అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఆయన భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులు ఆసుపత్రి నుంచి లాలాపేటలోని ఇంటికి తరలించారు. అనంతరం జీహెచ్ఎంసీ ఇండోర్ స్టేడియంలో అభిమానుల సందర్శనార్థం ఉంచారు. విషాదంపై సీఎం రేవంత్‌రెడ్డి, ప్రధాని మోదీ, మంత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ 1961 జూలై 18న వరంగల్ జిల్లా (ప్రస్తుతం సిద్దిపేట జిల్లా) మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో జన్మించారు. ఆయన బాల్యం కష్టాల కడలిలో అనాథగా గడిచింది. ఆయనకు ఏ విధమైన సంప్రదాయ, అధికారిక విద్య లభించలేదు. ఆయన నిరక్షరాస్యుడైనప్పటికీ, తెలంగాణ పల్లె వాతావరణంలో, జానపద కళారూపాలతో మమేకమై అపారమైన అనుభవాన్ని, లోకజ్ఞానాన్ని సంపాదించారు. బాల్యంలో గొర్రెలు కాసే వృత్తిలో, ప్రకృతి ఒడిలో స్వతస్సిద్ధంగా పాటలు ఆశువుగా అల్లేవారు. తెలంగాణ పల్లె జీవితం, శ్రమ, కష్టాలు, పండుగల సంస్కృతి ఆయన కవిత్వానికి తొలి గురువులుగా నిలిచాయి. పల్లెటూరి జీవన విధానం, జానపద సాహిత్యం, పాటలు ఆయన కవిత్వానికి మూల స్తంభాలుగా మారాయి. ఎలాంటి సాహిత్య నేపథ్యం లేకపోయినా, తనలోని సహజసిద్ధమైన ప్రతిభతో, స్వయంకృషితో అగ్రశ్రేణి కవుల్లో ఒకరిగా ఎదిగారు. శృంగేరి మఠానికి చెందిన శంకర్ మహారాజ్ ఆయన పాటలు విని ప్రత్యేకంగా ప్రోత్సహించారు.

## - మలిదశ ఉద్యమ సారథి




మలిదశ తెలంగాణ ఉద్యమంలో కవిగా, సాంస్కృతిక సారథిగా అందెశ్రీ నిరుపమానమైన, మహోన్నతమైన పాత్ర పోషించారు. ఆయన పాటలు, కవిత్వం తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని, అంతర్గత చైతన్యాన్ని నింపాయి. తెలంగాణ ధూంధాం కార్యక్రమాలకు రూపకల్పన చేసి, రూపశిల్పిగా ఉండి ప్రజల్లో రాజకీయ అవగాహన కల్పించారు. ఆయన రచనలు తెలంగాణ ప్రజల సామ్యవాద ఆకాంక్షలకు ప్రతిబింబాలుగా నిలిచాయి. తెలుగు సినిమా రంగంలో రచయితగా వారి పాత్ర. "మాయమై పోతున్నాడమ్మో మనిషన్నవాడు" పాటను 'ఎర్ర సముద్రం' సినిమా కోసం రాశారు. ఈ పాట ఆంధ్రప్రదేశ్ లోని విశ్వవిద్యాలయాల తెలుగు సిలబస్ లో కూడా చేర్చబడింది. "పల్లె నీకు వందనములమ్మో" వంటి పాటలు తెలంగాణ పల్లెటూరి స్వచ్ఛతను, సహజత్వాన్ని కళ్లకు కట్టినట్టుగా ప్రదర్శిస్తాయి. 'గంగ', 'బతుకమ్మ', 'బొమ్మల కొలువు' వంటి అనేక సినిమాలకు పాటలు, సందర్భోచిత సంభాషణలు అందించి, తన సాహిత్య ప్రతిభను వెండితెరపై కూడా అద్భుతంగా చాటుకున్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు.

## - ఉద్యమ గొంతుక

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆ గొంతుక, ఆ కలం నుంచి వెలువడిన పాటలు జీవనాడిలా, ఊపిరిలా నిలిచాయి. "మాయమై పోతున్నాడమ్మో మనిషన్న వాడు" అనే పాట ఆధునిక సమాజంలో మానవీయ విలువలు, నైతిక ప్రమాణాలు ఎలా పతనమవుతున్నాయో, మనిషి కేవలం స్వార్థంతో ఎలా జీవిస్తున్నాడో లోతుగా విశ్లేషిస్తూ యావత్ ప్రజానీకాన్ని ఆత్మవిమర్శ చేసుకునేలా ఆలోచింపజేసింది. ఆ పాటలోని ఆర్తి, సందేశం ఆయన రచన ఎంత గొప్పదో చాటుతుంది. అనుక్షణం ప్రజల మధ్యనే జీవిస్తూ, తాను నడియాడిన నేలను విడిచి బ్రతకలేనంటూ తన తుది శ్వాస వరకు ఒక సామాన్య మానవుడిగానే జీవించి, తన సాహిత్యంతో కోట్ల ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నాడు ఆ అద్వితీయ వాగ్గేయకారుడు. ఆయన రచనలు చరిత్రపుటల్లో శాశ్వతంగా నిలబడతాయి. అందుకు నిలువెత్తు నిదర్శనం ఈ పాట "జయ జయహే తెలంగాణ" గీతం. ఈ గీతం తెలంగాణ రాష్ట్ర ప్రజల ఉద్యమ స్ఫూర్తికి, చరిత్రకు, సంస్కృతికి, గొప్పదనానికి సజీవ రూపంగా అద్దం పడుతుంది. దీని ప్రాధాన్యతను గుర్తించి, ఇది తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించబడింది.

## - సినిమా రంగం, బిరుదులు..

2006లో 'గంగ' చిత్రానికి ఉత్తమ గేయ రచయితగా ప్రతిష్టాత్మక నంది పురస్కారం లభించింది. దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 'లోకకవి' బిరుదుతోపాటు అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ వారి గౌరవ డాక్టరేట్ వంటి అనేక జాతీయ, సాహితీ పురస్కారాలు అందుకున్నారు. అందెశ్రీ జీవితం, కవిత్వం- సాహిత్యానికి పాఠశాల విద్య అడ్డంకి కాదని, కేవలం అనుభవం, నిబద్ధత, ప్రజలపై నిస్వార్థమైన ప్రేమ ఉంటే సరికొత్త చరిత్రలు సృష్టించవచ్చని నిరూపించారు. ఆయన పాటలు తరతరాలకు తెలంగాణ సంస్కృతి, ఉద్యమ స్ఫూర్తిని అందిస్తూనే ఉంటాయి. ఆయన కేవలం కవి కాదు, తెలంగాణ ఆత్మగౌరవానికి శాశ్వత ప్రతీకగా నిలిచిన ప్రజాకవి అందెశ్రీ .



# ధాన్యం సేకరణ సవ్యంగా జరిగేలా చర్యలు చేపట్టాలి







## రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**ఆదిలాబాద్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పత్తి, వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని, ఇందులో భాగంగా రైతులు సాగుచేసిన పంటను కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పత్తి, వరి కొనుగోలు ప్రక్రియ రాష్ట్రంలో సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేపట్టాలని, సరిహద్దుల వద్ద అక్రమ రవాణాను అరికట్టాలని తెలిపారు. 2025-26 ఖరీఫ్ సీజన్ పంటలైన వరి, మక్కజొన్న, పత్తి కొనుగోలు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువచ్చే సమయంలో పాటించవలసిన నిబంధనలపై రైతులకు అవగాహన కల్పించాలని, రైతుల వివరాలు స్పష్టంగా ట్యాబ్ లలో నమోదు చేసి చెల్లింపు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 11 పత్తి కొనుగోలు కేంద్రాలు, 33 జిన్నింగ్ మిల్లులు ద్వారా కొనుగోళ్ళు ప్రారంభమయ్యాయి అని తెలిపారు. కొనుగోళ్లను 12 క్వింటాలకు పెంచాలని, కౌలు రైతులకు ఏఈఓ ల ద్వారా మేజ్, సోయాబీన్ అవకాశం కల్పించాలని కలెక్టర్ మంత్రులను కోరారు. వీటితోపాటు జిల్లాలో 12 సోయాబీన్, 6 మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్ళు సజావుగా జరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా 4 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెండు రోజుల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, డిప్యూటీ కలెక్టర్ వంశీకృష్ణ, వ్యవసాయ మార్కెటింగ్, రవాణా, సిసిఐ, ఇతర సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీపై అభిమానాన్ని చాటుకున్న చిత్రకారుడు



**తాంసి, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
తాంసి మండలంలోని పొన్నారి గ్రామానికి చెందిన గట్టు రాజు తెలంగాణ పాటల రచయిత అందెశ్రీపై అభిమానం చాటుకున్నారు. సోమవారం అందెశ్రీ మరణించిన విషయాన్ని తెలుసుకున్న యువకుడు ఆయన రాసిన పాటను గుర్తు చేసుకొని ఆయన చిత్రాన్ని గీసి నివాళులర్పించారు. ఆయన మృతి తెలంగాణ రచయిత లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు.

# రహదారి మరమ్మతులు ప్రారంభం


## ప్రభాత సమాచారం కథనానికి స్పందన



**లోకేశ్వరం, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కనకాపూర్ బస్టాండ్ నుంచి ముధోల్ వెళ్లే రహదారి అధ్వాన్నంగా తయారైందని స్థానికులు తెలిపారు. దీనిపై ఈనెల 3న కనకాపూర్ రోడ్డు శీర్షికతతో కథనం ప్రచురితమైంది. దీంతో అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణం చేపట్టడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కనకాపూర్ రోడ్డు అదుపు తప్పితే అంతే సంగతి పట్టించుకోని అధికారులు, రహదారి కోతకు గురై ఏర్పడిన గుంత. శీర్షికతతో కథనం ప్రచురితమైంది. దీంతో అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణం చేపట్టడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ 'ప్రభాత సమాచారం' తెలుగు దినపత్రికకు గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# నూతన ఆలయ విగ్రహా ప్రతిష్టాపనకు ఆహ్వానం

**సారంగాపూర్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మంగళవారం నుండి గురువారం వరకు మూడు రోజులపాటు జరిగే వేడుకలకు హాజరు కావాలని గౌడ సంఘం ఆద్వర్యంలో సోమవారం తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మి కాంతారావు, ఏవో వికర్ అహ్మద్ డిప్యూటీ తాసిల్దార్ రవీందర్ ఎస్బిఐ బ్యాంక్ సిబ్బందికి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.




# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**ఆదిలాబాద్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం డిమాండ్ చేశారు. వరంగల్ డిక్లరేషనను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట రాస్తారోకో నిర్వహించారు. రాష్ట్రంలో ఫసల్ బీమా పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. నాయకులు దయాకర్, విజయ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**కుభీర్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పార్డి (బి) ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తెలంగాణ స్కిల్ అకాడమిక్ టాలెంట్ వారి ఆధ్వర్యంలో సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని జుమ్మెరథ పేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మండల స్థాయిలో వ్యాసరచన పోటీలు, టాలెంట్, తదితర పోటీలు నిర్వహించి జిల్లా కేంద్రంలో మండలం నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. దీంతో జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రథమ స్థాయిలో నిల్చిన పార్డి (బి) ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి కార్తీక్ జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న విద్యార్థికి మొమంటో ప్రశాంసా పత్రం అందజేశారు. దింతో జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థి 13న నిర్వహించే రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంఘం అధ్యక్షులు మహేందర్ ప్రధాన కార్యదర్శి సదానందం, ప్రధానోపాధ్యాయులు నారాయణ్ రెడ్డి తదితరులున్నారు.




# హత్యాయత్నం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**ఆదిలాబాద్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీ అమ్మాయిని కులం పేరుతో దుషిస్తూ, చిత్రహింసలు పెట్టి, చంపే ప్రయత్నం చేసిన కాటిపెల్లి విజయ్ రెడ్డి తల్లిదండ్రులు బాధితురాలి అత్తమామలు అశోక్ రెడ్డి, భూమక్కలను అరెస్టు చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్)రాష్ట్ర ప్రధాన కార్య దర్శి పూసం సచిన్ డిమాండ్ చేశారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట బాధితురాలితో కలిసి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ముందుగా కార్యాలయం నుండి ర్యాలీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా పూసం సచిన్ మాట్లాడుతూ.. 2023 సంవత్సరంలో జైనథ్ మండలం బెల్లూరి చెందిన ఆదివాసీ అమ్మాయి సోని అదే గ్రామానికి చెందిన కాటిపెల్లి విజయ్ రెడ్డి అనే అతనితో ప్రేమ వివాహం జరిగిందని తెలిపారు. గత నెల 18 వ తేదీన కాటిపెల్లివిజయ్ రెడ్డి, అశోక్ రెడ్డి, బుమక్క ముగ్గురు కలిసి మూడు రోజుల పాటు ఒక గదిలో బందించి చిత్ర హింసలు పెట్టి కుల పేరుతో దుషించి పురుగుల మందు నోట్లో వేసి చంపెందుకు యత్నించారు. వరకట్నం కోసం వేదించారు. కులం తక్కువ అమ్మాయి మా ఇంటికి కడుపులో బిడ్డ రూపంలో వారసుని తెస్తుందని కుల దురహంకారంతో చంపెందుకు ప్రయత్నం చేసారని ఆరోపించారు. ఘటన జరిగి ఇన్ని అవుతున్న పోలీసులు నిందుతులని అరెస్ట్ చేయలేదని విమర్శించారు. ఇటీవల ధర్నా చేస్తే కాటిపెల్లి విజయ్ రెడ్డిని అరెస్ట్ చేశారని కానీ ఆయన తల్లిదండ్రులను మాత్రం అరెస్ట్ చేయలేదని విమర్శించారు. పోలీసులు విచారణ పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే అరెస్ట్ చేయాలనీ, బాధిత ఆదివాసీ మహిళకు ఆస్థిలో వాటా ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని, డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఆర్.మంజుల, జిల్లా కార్యదర్శి లంక జమున, అధ్యక్షురాలు శకుంతల, గ్రామస్తులు మడావి జైతు పటేల్, దుర్వ చంపత్ రావ్, లింగు, కిష్టు, మహాజన్, దుర్వ అర్జున్ పాల్గొన్నారు.

# అది చేయాలని ఉంది...



నేషనల్ క్రష్ రష్మిక మందన్నా కొరియన్ డ్రామాలపై తనకున్న ఇష్టాన్ని గతంలో చాలా సందర్భాల్లో చెప్పింది. అయితే తాజాగా 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రష్మిక మరోసారి కొరియన్ డ్రామాలపై తన ఇష్టాన్ని చాటుకుంది. కొరియన్ డ్రామాలో నటించే అవకాశం వస్తే తప్పకుండా చేస్తానని చెప్పుకొచ్చింది. ఎప్పటికైనా ఒక కొరియన్ డ్రామా చేయాలని అనుకుంటున్నాను. అది చాలా సరదాగా ఉంటుంది. అయితే నాకు ఎలాంటి పాత్ర ఇస్తారనే దానిపై కూడా ఆధారపడి ఉంటుంది. ఆ పాత్ర, ప్రాజెక్ట్ సరైనదిగా అనిపిస్తేనే చేస్తానని తెలిపింది. రష్మిక మందన్న వరుస విజయాలతో ఫుల్ జోష్‌లో ఉంది. ఇటీవలే 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. నటుడు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మరియు మలయాళంతో సహా అనేక భాషల్లో విడుదలైంది. మొదటి రోజు మిక్స్డ్ టాక్ వినిపించినప్పటికీ..రెండవ రోజు ఊపందుకుంది. పాజిటివ్ మౌత్ టాక్ ద్వారా రెండో రోజు సినిమా వసూళ్లు గమనీయంగా పెరిగాయి. ఈనెల 7న విడుదలైన ఈ చిత్రం మూడు రోజుల్లో అన్ని భాషల్లో కలిపి రూ. 6 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది.

# అంతా సెట్టయినట్లేనా..




టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ గురించి అందరికీ తెలిసిందే. హనుమాన్ మూవీతో ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించారు. నేషనల్ వైడ్‌గా గుర్తింపు సంపాదించుకున్నారు. అప్పటికే పలు సినిమాలు తెరకెక్కించిన ఆయన.. హనుమాన్ తో పాన్ ఇండియా రేంజ్ లో అలరించి సూపర్ హిట్‌ను సొంతం చేసుకున్నారు. అయితే హనుమాన్ తర్వాత ఇప్పటి వరకు మరో మూవీతో ప్రేక్షకుల ముందుకు రాలేదు ప్రశాంత్ వర్మ. ఆయన నుంచి కొత్త సినిమా రాకుండా.. వస్తున్న సంక్రాంతితో రెండేళ్లు అవుతుంది. కానీ ఆయన లైనప్ లో భారీ సినిమాలు ఉన్నాయి. ఇప్పటికే వాటిని అనౌన్స్ చేసినా.. ఈ మధ్య కాలంలో ఎలాంటి మ్యాసివ్ అప్డేట్ మాత్రం ఇవ్వలేదు. అందులో ఒకటి జై హనుమాన్. బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన హనుమాన్ కు సీక్వెల్ గా ఆ సినిమా రానున్న సంగతి విదితమే. ఇప్పటికే సీక్వెల్ ఉంటుందని చెప్పిన ప్రశాంత్ వర్మ.. ఆ మధ్య చిన్న గ్లింప్స్ ను రిలీజ్ చేశారు. కొన్నిరోజుల క్రితం కన్నడ ప్రముఖ నటుడు రిషబ్ శెట్టి కీలక పాత్ర పోషిస్తున్నట్లు అనౌన్స్ చేశారు. స్పెషల్ పోస్టర్ కూడా విడుదల చేశారు. దీంతో సినిమా షూటింగ్ స్టార్ట్ అయిందని అంతా అనుకున్నారు. కానీ అది నిజం కాదు. ఇంకా రెగ్యులర్ షూటింగ్ మొదలు కాలేదు. ఆ విషయాన్ని రిషబ్ శెట్టి.. ఇటీవల తన కాంతార చాప్టర్ 1 మూవీ ప్రమోషన్స్ లో స్పష్టం చేశారు. చిత్రీకరణకు ఏర్పాట్లు జరుగుతున్నాయని.. 2026 జనవరిలో సెట్స్‌పైకి మూవీ వెళ్తుందని తెలిపారు. అయితే ఆయన చెప్పింది నిజమే. 2026 జనవరిలో షూటింగ్ ను స్టార్ట్ చేసేందుకు ఇప్పుడు ప్రశాంత్ వర్మ సిద్ధమవుతున్నారని సమాచారం. రీసెంట్ గా ఆయనపై కొన్ని ఆరోపణలు రాగా.. ప్రశాంత్ వర్మ క్లారిటీ ఇచ్చారు. స్పెషల్ నోట్ రిలీజ్ చేశారు. ఇప్పుడు అంతా సెట్ అయినట్లు కనిపిస్తున్నారు. షూటింగ్ ను మొదలుపెట్టేందుకు రెడీ అవుతున్నారు. ఇక హనుమాన్ సీక్వెల్ కావడంతో జై హనుమాన్ పై ఇప్పటికే ఆడియన్స్ లో భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి. దానికి తోడు రిషబ్ శెట్టి లాంటి పర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ నటుడు ప్రధాన పాత్రలో కనిపించనుండడంతో ప్రాజెక్ట్ పై ఆసక్తి మరింత పెరిగింది. అయితే 2026 జనవరిలో సెట్స్‌పైకి మూవీ వెళ్లనుండగా.. పోస్ట్ ప్రొడక్షన్, ప్రమోషన్స్ కలుపుకుంటే సినిమా 2027లో రిలీజ్ అయ్యే ఛాన్స్ ఉంది. మరి ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# OTTలోకి 'తెలుసు కదా'..



సిద్ధు జొన్నలగడ్డ, రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన తెలుగు రొమాంటిక్ డ్రామా తెలుసు కదా త్వరలో Netflix లో స్ట్రీమింగ్ కోసం సిద్ధమవుతోంది. ఈ సినిమా నవంబర్ 14 డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో ప్రేక్షకుల కోసం అందుబాటులోకి వస్తుంది. 'తెలుసు కదా' ని డెబ్యూట్ డైరెక్టర్ నీరజ కోన దర్శకత్వం వహించారు. T.G. విశ్వప్రసాద్, వివేక్ కూచిబోట్లా ప్రొడ్యూసర్‌గా People Media Factory బ్యానర్‌లో నిర్మించారు. సినిమాకు సంగీతం తమన్ ఎస్ ఎస్ అందించారు. థియేటర్స్‌లో సినిమా అక్టోబర్ 17 న విడుదల అయ్యింది, భారతదేశం, విదేశాల్లో ప్రేక్షకులను ఆకట్టుకుంది. కథలో వరుణ్, ఒక ప్రొఫెషనల్ చెఫ్, మ్యారేజ్ పోర్టల్స్ ద్వారా అంజలిని కలుస్తాడు. వారి ప్రేమ అనుకోకుండా వేగంగా అభివృద్ధి చెందుతుంది. వివాహం చేసుకుంటారు. ఫ్యామిలీ ప్లానింగ్ సమయంలో, అంజలి గర్భం కష్టాలు ఎదుర్కొంటుంది. వైద్య సలహాతో, వారు IVF స్పెషలిస్ట్ ని సంప్రదించి, సరోగసీ ద్వారా బిడ్డని కనడానికి నిర్ణయించుకుంటారు. ఈ సరోగసీ చేసే డాక్టర్ వారి ఇంట్లో చేరి, వారి రోజువారీ జీవితంలో, సంబంధాలలో మార్పులు తీసుకురావడం ద్వారా కొత్త విషయాలు బయట పడతాయి. అసలు వీరి ముగ్గురి మధ్య ఏం జరుగుతోందో తెలియాలి అంటే సినిమా చూడాల్సిందే. సినిమాలో హర్ష చెముడు కూడా కీలక సపోర్టింగ్ పాత్రలో కనిపించారు.




## సందీప్ కిషన్ 'సిగ్మా' ఫస్ట్ లుక్ కేక!

హీరో సందీప్ కిషన్ మరో కొత్త సినిమాతో పలకరించబోతున్నాడు. ఈ ఏడాది ప్రారంభంలో 'మజాకా' సినిమాతో ఫ్యామిలీ ఆడియన్స్ ను ఆకట్టుకున్న సందీప్.. ఇప్పుడు ఓ యూత్ ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ తో సిద్ధమయ్యాడు. తాజాగా తన కొత్త సినిమా 'సిగ్మా' ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేసింది చిత్రబృందం. ఈ అన్యాయమైన ప్రపంచంలో కూడా మీ వ్యక్తిత్వాన్ని మీరు వదులుకోనప్పుడు మీరు సిగ్మా అనే క్యాప్షన్ పోస్టర్ షేర్ చేశారు. దీని ప్రకారం సినిమాలో సందీప్ పాత్ర ఎంతో ధైర్యవంతంగా, దేనికి భయపడని విధంగా ఉండబోతుందని తెలుస్తోంది. పోస్టర్ సందీప్ బంగారు కడ్డీలు, నోట్ల కట్టల కుప్పపై కూర్చొని చాలా పవర్ ఫుల్ గా కనిపించాడు. చూస్తుంటే ఇదొక డబ్బు, అధికారం చుట్టూ తిరిగే కథగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది.




## త్రిషకు మరోసారి బాంబు బెదిరింపులు!

స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ కు మరో సారి బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. చెన్నై ఆళ్వార్‌పేట్ లోని త్రిష ఇంట్లో బాంబు పెట్టినట్లు డీజీపీ కార్యాలయానికి బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు, డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు త్రిష ఇంటికి చేరుకొని తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. దీంతో పోలీసులు దీనిని ఒక ఫేక్ బెదిరింపుగా తేల్చారు. త్రిష ఇంటికి ఇలా బాంబు బెదిరింపులు రావడం ఇది నాలుగో సారి! ఈ మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బెదిరింపు మెయిల్ చేసిన వ్యక్తుల కాల్ లొకేషన్లు, టెక్నికల్ ఆధారాలను సేకరించే పనిలో ఉన్నారు. ఇది కేవలం ఆకతాయిల పనా? లేదా దీని వెనుక ఏదైన వ్యక్తిగత కుట్ర ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. త్రిషకు మాత్రమే కాదు గత కొన్ని రోజులుగా తమిళనాడులో ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్, గవర్నర్, ఇతర సినీ ప్రముఖులైన రజనీకాంత్, విజయ్, నయనతార వంటి ప్రముఖుల ఇళ్లకు వరుసగా ఇలాంటి బాంబు బెదిరింపులు వస్తున్నాయి. దీనికి వెనుక కారణం ఏంటి? అనేది ఇంకా తెలియలేదు. ప్రస్తుతం పోలీసులు ఈ బెదిరింపులకు పాల్పడుతున్న వారిని గుర్తించడానికి ప్రయత్నిస్తున్నారు. ఇక త్రిష సినిమాల విషయానికి వస్తే.. 40 ఏళ్ళ వయసులోనూ వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది ఈ బ్యూటీ. ప్రస్తుతం తెలుగులో మెగాస్టార్ సరసన 'విశ్వంభర', తమిళ్లో సూర్య జోడీగా 'కరుప్పు', మలయాళంలో మోహన్ లాల్ 'రామ్' సినిమాలో నటిస్తోంది. 'స్టాలిన్' తర్వాత దాదాపు 18 ఏళ్లకు 'విశ్వంభర' సినిమాతో మళ్ళీ త్రిష- మెగాస్టార్ జోడీ తెరపై కనిపిస్తుండడం అభిమానుల్లో ఆసక్తిని పెంచింది.

# ఓటీటీ ప్రియులకు పండగే..

ఈ వారం ఓటీటీ, థియేటర్ ప్రేక్షకులను అలరించేందుకు అదిరిపోయే సినిమాలు సిద్ధంగా ఉన్నాయి. కొన్ని పెద్ద సినిమాలతో పాటు చిన్న సినిమాలు కూడా బాక్సాఫీస్ పోటీకి సిద్ధమయ్యాయి. ఈ వారం ఓటీటీ, థియేటర్ సినిమాల ఫుల్ లిస్ట్ ఇక్కడ చూద్దాం.. దుల్కర్ సల్మాన్, భాగ్య శ్రీ జంటగా నటించిన లేటెస్ట్ మూవీ 'కాంత' ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలో టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు. 1950ల నాటి కాలాన్ని ప్రతిబింబిస్తూ మద్రాస్ నేపథ్యంలో దీనిని రూపొందించారు. రానా దగ్గుబాటి, దుల్కర్ కలిసి స్వయంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే మూవీ ట్రైలర్, ఇతర ప్రచార చిత్రాలు విడుదలవగా.. సూపర్ రెస్పాన్స్ వచ్చింది. నాగార్జున రామ్ గోపాల్ వర్మ కల్ట్ క్లాసిక్ 'శివ' చిత్రం మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. దివంగత నటుడు, తెలుగు సినిమా లెజెండ్ అక్కినేని నాగేశ్వర రావు శతజయంతి వేడుకల సందర్భంగా నవంబర్ 14న 'శివ' చిత్రాన్ని రీరిలీజ్ చేస్తున్నారు. 4k డాల్బీ అట్మాస్ వెర్షన్ లో దీనిని విడుదల చేస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించిన ఈ చిత్రంలో అమల, నాగార్జున జంటగా నటించారు. చాందిని చౌదరి విక్రాంత్ జంటగా నటించిన 'సంతాన ప్రాప్తిరస్తు' చిత్రం నవంబర్ 14న విడుదల కానుంది. నేటి తరం ఎదుర్కొంటున్న సంతాన లేమి సమస్య ఇతివృత్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇందులో తరుణ్ భాస్కర్, వెన్నెల కిశోర్, అభినవ్ గోమటం తదితరులు కీలక పాత్రల్లో నటించారు.




ఓటీటీ సినిమాలు

**అమెజాన్ ప్రైమ్**
ప్లే డేట్ : నవంబరు 12

**జియో హాట్ స్టార్**
జాలీ ఎల్ఎల్‌బీ : నవంబరు 14

**నెట్‌ఫ్లిక్స్**
మెర్రైన్స్ : నవంబరు 10
దిల్లీ క్రైమ్ 3: నవంబరు 13
డ్యూడ్ : నవంబరు 14

**జీ5**
మనోరమా మ్యాక్స్
కఫ్లింగ్ : నవంబరు 14
ఇన్‌స్పెక్షన్ బంగ్లా : నవంబరు 14

# సింగరేణి ఉద్యోగుల ఇండ్ల నిర్మాణం కోసం రూ.300 కోట్లు

**హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు**

**39వ నిర్మాణాత్మక సమావేశంలో పాల్గొన్న సింగరేణి సీఎండీ బలరాం నాయక్, గుర్తింపు సంఘం నాయకులు**

**బెల్లంపల్లి, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వ దిశా నిర్దేశంలో అంతర్జాతీయ సంస్థగా ఎదుగుతున్న సింగరేణికి సుస్థిర భవిష్యత్ అందించడానికి ప్రతీ ఉద్యోగి భాగస్వామి కావాలని, ముఖ్యంగా పని సంస్కృతిని మెరుగు పరుస్తూ ప్రతీ ఒక్క ఉద్యోగి తనకు కేటాయించిన షిఫ్ట్‌లో 8 గంటల పూర్తి సమయాన్ని కంపెనీ కోసం పనిచేసేందుకు యాజమాన్యం తీసుకుంటున్న చర్యలకు గుర్తింపు కార్మిక సంఘం సహకారం అందించాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కోరారు. సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో జరిగిన 39వ నిర్మాణాత్మక సమావేశంలో ఆయన మాట్లాడారు.. బొగ్గు రంగంలో పోటీని తట్టుకునేందుకు బొగ్గు ధరలను తగ్గించామని, ఈ నేపథ్యంలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం అనివార్యమని, అప్పుడే సంక్షేమ కార్యక్రమాలను కూడా కొనసాగించడానికి, ఉపాధి కల్పనకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్పత్తి ఖర్చు తగ్గించాలంటే ఉద్యోగులు పూర్తి పని గంటలు సద్వినియోగం చేస్తూ యంత్రాలను పూర్తిగా వినియోగించాలన్నారు. విధులకు గైర్హాజరు అవుతున్న కార్మికులు విధులకు హాజరయ్యేలా అవగాహన కల్పించాలని, తద్వారా క్రమశిక్షణను పెంచడం సాధ్యమవుతుందన్నారు. రక్షణ, నాణ్యత పెంపుదలకు మరింత కృషి జరగాలన్నారు. సింగరేణి సంస్థ రానున్న రోజుల్లో దేశంలోని 10 రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహించేలా విస్తరణ ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు సాగుతున్నట్లు సీఎండీ ఎన్. బలరామ్ తెలిపారు. బొగ్గు రంగానికే పరిమితమైన సంస్థను 5 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి చేసేలా తీర్చిదిద్దేందుకు వీలుగా సింగరేణి గ్రీన్ ఎనర్జీ, అలాగే విశ్వవ్యాప్తంగా కీలక ఖనిజ అన్వేషణ, మైనింగ్కు సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ కంపెనీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సింగరేణిలో ఉన్న 40 వేల మంది ఉద్యోగులు, సంస్థపై ఆధారపడిన 30 వేల మంది కాంట్రాక్టు కార్మికుల భవిష్యత్ దృష్ట్యా కొత్త బొగ్గు గనులను వేలంలో దక్కించుకోవడానికి కృషి చేస్తున్నామని, తద్వారా సింగరేణికి మరో వందేళ్ల భవిష్యత్ ఉంటుందన్నారు.

**300 కోట్ల వ్యయంతో వెయ్యి క్వార్టర్ల నిర్మాణం..**
సింగరేణి ఉద్యోగులకు దేశంలోనే ఏ సంస్థల్లో లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, వీటిని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఉద్యోగులకు విశాలమైన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం 300 కోట్లకు పైగా వెచ్చించి గోదావరిఖని, శ్రీరాంపూర్, మణుగూరు, కొత్తగూడెం, భూపాలపల్లి తదితర ప్రాంతాల్లో వెయ్యి క్వార్టర్ల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే అత్యాధునిక వైద్య సేవలు అందించడానికి గోదావరిఖనిలో వచ్చే రెండు నెలల్లో క్యాథ్ ల్యాబ్ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు కోసం చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఉద్యోగుల పిల్లలకు జాతీయ స్థాయి విద్యా బోధనను అందించేందుకు ఇప్పటికే రామగుండం-2 ఏరియాలో సీబీఎస్ఈ స్కూల్ను ప్రారంభించామని, ఇతర ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం తమ బాధ్యత అని, కానీ కంపెనీ మనుగడ విషయంలో పని సంస్కృతిని మెరుగుపరిచే బాధ్యతను పంచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. సింగరేణిని అంతర్జాతీయ కంపెనీగా తీర్చిదిద్దడానికి సీఎండీ ఎన్.బలరామ్ తీసుకుంటున్న చొరవను ప్రత్యేకంగా అభినందించారు. సింగరేణిని కాపాడటానికి తమ యూనియన్ తరఫున ఎన్నో త్యాగాలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని రూపొందించాలని, కొత్తగూడెంలో క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. విశ్రాంత కార్మికులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలన్నారు. కొత్తగూడెం భవిష్యత్ను దృష్టిలో ఉంచుకుని అక్కడ సింగరేణి ఆధ్వర్యంలో థర్మల్ పవర్ ప్లాంట్ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి పుట్టినిల్లు అయిన ఇల్లందు భవిష్యత్ కోసం కొత్త ప్రాజెక్టును త్వరగా ప్రారంభించాల్సిందిగా కోరారు. సింగరేణిలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికుల కోసం ఈఎస్ఐ సేవలు అందించేందుకు యాజమాన్యం తీసుకున్న చొరవను అభినందించారు. అలాగే కొత్తగూడెం బస్టాండ్ ఆధునికీకరణ కోసం సామాజిక బాధ్యత నిధులను కేటాయించిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ గుర్తింపు కార్మిక సంఘం ద్వారా వివరించిన సమస్యలపై నిబంధనల మేరకు పరిశీలించి చర్యలు తీసుకుంటామని, ఆర్థిక పరమైన సమస్యలపై కమిటీలు వేసి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమానికి డైరెక్టర్(పర్సనల్) గౌతమ్ పొట్రు స్వాగత ఉపన్యాసం చేశారు. డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పి అండ్ పి), ఎం.తిరుమల రావు (ఈ అండ్ ఎం), జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జీఎం (పర్సనల్) ఐఆర్, పీఎం కవితా నాయుడు, ఇతర జీఎంలు పాల్గొన్నారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ తో పాటు వివిధ ఏరియాల నుండి హాజరైన గుర్తింపు కార్మిక సంఘం ప్రతినిధులు అనేక సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న కార్మిక నాయకులు కొందరు మాట్లాడుతూ.. సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ ఎంతో సాదాసీదాగా కార్మికులతో కలిసిపోయి వారి సమస్యలు తెలుసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఒక ఛైర్మన్ గా కంటే ప్రజల మనిషిగా కార్మికుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారన్నారు.



## పత్తి,సోయా కొనుగోలు
# పరిమితిని పెంచాలి

**ఆదిలాబాద్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పత్తి, సోయా కొనుగోళ్ల పరిమితిని పెంచి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని బీజేపీ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పవార్ రామారావు పటేల్‌లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావ్‌ను హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రాన్ని అందించారు. సోయాపంట ఎకరాకు ఆరు క్వింటాళ్ల మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, ఎకరాకు 7.60 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని కోరారు. అదే విధంగా సీసీఐ ద్వారా పత్తిని ఎకరాకు 7 క్వింటాళ్ల నుంచి 12 క్వింటాళ్ల వరకు పరిమితిని పెంచాలన్నారు. కౌలు రైతులను గుర్తించి వారి పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## చిరుత దాడిలో రెండు ఆవులు మృతి

**తిర్యాణి, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
మండలంలోని దేవాయి గూడ పంచాయతీ పరిధి తోయగూడెం గ్రామంలో మడావి సోము అనే రైతుకు చెందిన రెండు ఆవులు ఆదివారం రాత్రి చిరుత పులి దాడిలో మృతి చెందినట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం తోయగూడెం గ్రామశివారులో ఎడ్ల కొట్టం వద్ద రోజు వారీగా ఆదివారం సాయంత్రం పశువులను ఉంచి సోమవారం ఉదయం వచ్చి చూడగా రెండు ఆవులు కొట్టానికి 50 మీటర్ల దూరంలో మృతి చెంది ఉన్నాయి. ఆవులపై గాయాలతో పాటు ఈడ్చుకుంటూ వెళ్లినట్లు ఆనవాలు ఉండడంతో చిరుత పులి చంపి ఉంటుందని భావిస్తున్నారు. ఎఫ్ఆర్‌వో శ్రీనివాస్‌ను వివరణ కోరగా ఘటన స్థలంలో చిరుత పులికి సంబంధించిన ఎలాంటి ఆనవాళ్లు లభించ లేదని, ఆవులను చంపింది ఏంటని ఇంకా నిర్ధారించలేదన్నారు.

# ఎస్‌టియుటిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జుట్టు గజేందర్




**నిర్మల్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
ఎస్‌టియుటిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నిర్మల్‌కు చెందిన జుట్టు గజేందర్ ఎన్నికయ్యారు. ఇటీవల రాష్ట్రోపాధ్యాయ సంఘ భవనంలో నిర్వహించిన 79వ వార్షిక కౌన్సిల్ సమావేశంలో నిర్మల్ జిల్లాకు చెందిన జుట్టు గజేంద్ర ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు ఎస్టియు జిల్లా అధ్యక్షులుగా రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులుగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించిన గజేందర్‌కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి రావడంతోసంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన గజేంద్రుడు ఎన్నికవ్వడం పట్ల నిర్మల్ జిల్లా అధ్యక్షులు భూమన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి జె. లక్ష్మణ్ సన్మానం చేశారు. విద్యారంగా అభివృద్ధి పట్ల విశేషమైన అవగాహనతో పాటు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరంగా కృషి చేస్తున్న గజేందర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవ్వడం ద్వారా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం కావడమే కాకుండా సంఘ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. జిల్లా నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నాగభూషణ్, గోవింద నాయక్, రాష్ట్ర కార్యదర్శులుగా అనుగు బాజారెడ్డి, ఎస్. లక్ష్మీ నరసయ్య, ఆర్థిక కమిటీ సభ్యులుగా ఇర్ఫాన్ షేక్, శ్రీనివాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఉత్పత్తి సాధన కోసం చర్యలు

**రెబ్బెన, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
సింగరేణి బొగ్గు ఉత్పత్తి వార్షిక లక్ష్యం ప్రారంభమైనప్పటికీ ఉపరితల గనులపై వర్ష ప్రభావం చూపుతూనే ఉంది. నెల వారి ఉత్పతి సాధన కోసం అధికారులు చేపడుతున్నప్పటికీ వాతావరణం అను కూలించక ఆటంకం ఏర్పడుతుంది. వారం నుంచి వర్షాలు తగ్గుముఖం పట్ట డంతో లక్ష్యాలను అధిగమించేందుకు అధి కారులు ప్రణాళికలు రూపొందించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సంస్థ 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం నిర్ధేశించగా ఏడు నెలల్లో అక్టోబరు వరకు 22.64 మిలియన్ల బొగ్గు ఉత్పత్తి సాధించింది. మరో ఐదునెలల్లో లక్ష్యాన్ని చేరుకోవాల్సి ఉంది. అదే బెల్లంపల్లి ఏరియా వార్షిక లక్ష్యం 35 లక్షల టన్నులు కాగా, ఇప్పటికి 87 శాతం టన్నుల ఉత్పత్తి సాధించింది. ఏరియాలో ఒకే ఒక ఉపరితల గని ఖైరిగూడ ఉంది. కొత్త గోలేటి ఓసీపీకి ఇంకా మోక్షం కలుగక పోవటంతో ఏరియా మొత్తం ఖైరిగూడ ఓసీపీ పైనే ఆధార పడి ఉంది. రెండు నెలలుగా వరుసగా వర్షాలు కురియటం, మొంథా తుఫాన్ రావటంతో బొగ్గు ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపింది. నిర్దేశించుకున్న 35 లక్షల టన్నుల లక్ష్యాన్ని చేరుకోవాలంటే మరో ఐదు నెలల్లో 18 లక్షల టన్నుల సాధించాల్సి ఉంటుంది. జూన్‌లో పుంజుకుని అత్యధికంగా ఉత్పత్తి సాధించింది. వర్షాల ప్రభావంతో ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో యాభై శాతం ఉత్పత్తి సాధించలేదు. గత నెలలో ఏరియా 101 శాతంతో సంస్థలోనే ముందంజలో నిలిచింది. ఇప్పటి వరకు బెల్లంపల్లి ఏరియాలో నల వారిగా సాధించిన ఉత్పత్తి వివరాలు పరిశీలిస్తే.. ఏప్రిల్‌లో 3.50 లక్షల టన్నులకు 2.74 లక్షల టన్నులు సాధించి 78 శాతం నిలిచింది. మేలో 3.50 లక్షల టన్నులకు 3.04 లక్షల టన్నులు సాధించి 87 శాతం, జూన్‌లో 2.00 లక్షల టన్నులకు గాను 2.62 లక్ష ల టన్నులు 131 శాతం సాధించటం విశేషం. జూలైలో 2.00 లక్షల టన్నులకు గాను 2.00 లక్షల టన్నులు సా ధించి 100 శాతం, ఆగస్టు 2.00 లక్షల టన్నులకు గాను 1.50 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించి 68 శాతం నిలిచిం ది. సెప్టెంబరు 2.00 లక్షల టన్నులకు గాను 0.74 37 శాతం, అక్టోబరులో 3.00 లక్షల టన్నులకు గాను 3.03 లక్షల టన్నులు సాధించి 101 శాతంతో నిలిచింది.





## నిర్మల్ కవులతో
# అందెశ్రీకి అనుబంధం

**నిర్మల్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో జయ జయహే తెలంగాణ పాటను రచించి తెలంగాణ సమాజానికి చైతన్యం మేల్కొల్పిన అందెశ్రీతో నిర్మల్ జిల్లాకు చెందిన కవులు కళాకారులకు అనుబంధం ఉంది. నిర్మల్ జిల్లాలో తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించిన అందెశ్రీ ఆ కార్యక్రమానికి హాజరై నిర్మల్ కవులను అమితంగా ప్రేమించేవాడని జిల్లా కవులు రచయితలు ఆయన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆయన మృతి తెలంగాణ సమాజానికి సాహిత్యానికి తీరనిలోటని వారు పేర్కొన్నారు. నిర్మల్ కు చెందిన కవులు చక్రధరి, దామెర్ రాములు దేవిదాస్ మురళీధర్ కృష్ణంరాజు,తుమ్మలదేవరావు, వెంకట్, పత్తి శివప్రసాద్ తదితరులతో విడదీయలేని అనుబంధం ఉంది.

## లోక్ అదాలత్‌ను
# సద్వినియోగం చేసుకోవాలి

**మందమర్రి, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**
ఈ నెల 15న జరుగనున్న ప్రత్యేక లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పట్టణ సీఐ శశిధర్ రెడ్డి కోరారు. పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాలాన్ని, ధనాన్ని వృధా చేసుకోవడం కంటే సామరస్యం నిండిన రాజీమార్గమే అత్యుత్తమని తెలిపారు. లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం జరుగుతుందన్నారు. రాజీ పడదగిన కేసుల్లో కక్షిదారులు రాజీపడాలని సూచించారు. రాజీ మార్గం రాజా మార్గమని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని, కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లోక్ అదాలత్‌తో బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందన్నారు.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు





**కడెం, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు పథకం ఖానాపూర్ నియోజకవర్గంలో వేగంగా నిర్మాణ దిశగా ముందుకెళ్తూ, పలువురు లబ్ధిదారులు గృహ ప్రవేశాలు కూడా చేస్తున్నారు. కడెం మండలం కొండుకూరు గ్రామంలో అల్లి సుజాత - ముత్యంల నూతన ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై టెంకాయ కొట్టి, రిబ్బన్ కత్తిరించి గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదోడి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం

### ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ప్రత్యేక చర్యలు తీసుకొంటుందని అన్నారు. గృహ ప్రవేశానికి అతిథిగా వచ్చిన ఎమ్మెల్యేకు లబ్ధిదారులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ భూషణ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. 145 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు,షాది ముబారక్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఖానాపూర్, కడెం, దస్తురాబాద్, పెంబి మండలాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ఒకే రోజులో 145మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులని పంపిణి చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాది ముబారక్ అనేది పేదలకి వరం లాంటిది అన్నారు. మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా వెనకబడకుండా ఉపశమనం కలిగించే విదంగా ఉపయోగపడుతుంది అన్నారు. అందరు సకాలంలో చెక్కులను బ్యాంకులో వేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, నియోజకవర్గంలో ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తానని ఈసందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నమో నారాయణ

### జైనథ్ శ్రీ లక్ష్మీనారాయణుడి రథోత్సవం
### పురవీధుల్లో ఊరేగిన స్వామివారు - వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**జైనథ్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే అతి ప్రాచీన ఆలయాల్లో ఒకటైన జైనథ్ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రథోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసంలో నిర్వహించే శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం చేపట్టిన రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు డీసీసీబీ చైర్మన్ అడ్డీ బోజా రెడ్డి హాజరయ్యారు. తెలంగాణతో పాటు పక్కనే ఉన్న మహారాష్ట్రతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ సంప్రదా యాల ప్రకారం రథానికి ప్రత్యేక పూజలు చేసి, రథోత్సవాన్ని ప్రారంభించారు. మహిళలు మంగళహారతులతో ముందు నడవగా, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కళాకారులు, భక్తులు కోలాటాలాడుతూ, భజన సంకీర్తనలను ఆలపిస్తూసాగిన రథోత్సవ ఊరేగింపుతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు చేసిన శ్రీమన్నారాయణుని నామస్మరణతో గ్రామ పురవీధులన్నీ మారుమోగాయి. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.



# అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**

అటవీ భూముల అక్రమ ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో డీసీపీ భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌లతో కలిసి పోలీస్, రెవెన్యూ, అటవీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ భూముల అక్రమ ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సరైన అనుమతులు లేకుండా అటవీ భూములను ఆక్రమించిన, చెట్లను నరికిన క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. సంబంధిత శాఖల అధికారులు సమ న్వయంతో పని చేసి అటవీ భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలని, నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భీంపూర్‌లో పెరిగిన చలి తీవ్రత

**భీంపూర్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**

బీంపూర్ మండల కేంద్రంలో చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగిపోయింది. మండలంలోని అర్లీ (టీ)తో పాటు పలు గ్రామాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలను నమోదయ్యాయి. చలి తీవ్రత దృష్ట్యా ఉపశమనం పొందేందుకు ప్రజలు చలిమంటలు కాగారు. తీవ్ర చలి పరిస్థితులు నెలకొనున్నందున ప్రజలు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.



విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### ఇంచార్జీ ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మట్



**ఉట్నూర్, నవంబర్ 10 (ప్రభాత సమాచారం)**

గ్రీవెన్స్ సెల్‌లో గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం అందించే దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంచార్జీ ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మట్ అన్నారు. సోమవారం ఐటీడీఏ పీఓ ఛాంబర్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో వివిధ సమస్యల పై అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. నేరడిగొండ గ్రామానికి చెందిన పరశురామ్ తన వ్యవసాయ భూమికి సాగునీరు లేదని వెంటనే తనకు బోర్ వెల్ మంజూరు కోరుతూ అర్జీ సమర్పించారు. ఇంద్రవెల్లి మండలం మార్కగూడ గ్రామానికి చెందిన కొడప భీంరావ్ తనకు కిరాణా దుకాణం లోన్ మంజూరు చేయాలని, గుడిహత్నూర్ మండలం తోషం గ్రామానికి చెందిన నారాయణ తనకు గేదెల లోన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీలు వేరువేరుగా సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ పీఓ యువరాజ్ మర్మట్ మాట్లాడుతూ గ్రీవెన్స్ సెల్ లో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో అదనపు వైద్యశాఖ అధికారి ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం సందర్శించి ఔషధాలను పరికరాలను పరిశీలించి పరీక్షలు చేయించుకున్నారు. ఐటీడీఏకు వచ్చే ప్రజలందరికీ పరీక్షలు చేయించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.